Reg. No. 1118.

విడిప్రతిక అణ్ణా ౩.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 30. ANDHRA PATRIKA, MADRAS, FRIDAY, 17-3-1944 No. 292

ఫిన్లండుపార్లమెంట్ నిర్ణయం

దేశంలో అంతర్యుద్ధం ప్రారంభమగునా?

స్టాకుహోం, మార్చి 15: రష్యావారు సూచించిన సంధి షరతులగూర్చి నేటిదినం ఫిన్లాండు పార్లమెంటు రహస్య సమావేశంలో చర్చ జరిగెననియు ప్రభుత్వవర్గం పట్ల విశ్వాసతీర్మానం అత్యధికసంఖ్యాకులచే ఆమోదింపబడెననియు తెలియుచున్నది.

సంధివిషయమై రష్యాతో సంభాషణలు సాగింపవలయునా లేక మానుకొనవలెనా అను విషయమై ఫిన్లండు పార్లమెంటులో సమగ్రముగ చర్చ జరిగెననియు, ఈ విషయమున ఫిన్లండు ప్రభుత్వమువారు అనుసరించుచున్న విధానమును ఆమోదించుచు ఫిన్లాండు ప్రభుత్వముపట్ల విశ్వాసతీర్మానం ఆమోదింపబడెననియు తీర్మానానికి అనుకూలంగ 160 మంది ప్రతికూలంగ 40 మంది సమ్మతుల నొసగిరనియు తెలియుచున్నది.

అంతర్యుద్ధం ప్రారంభమగునా?

ఫిన్లాండు ప్రభుత్వంపట్ల పార్లమెంటు విశ్వాసం ప్రకటించిరిగాని సంధి విషయమున ఫిన్లండు ప్రభుత్వమువారెట్టి విధానము ననుసరించెదరో తెలియుటలేదు. ఎట్టి నిర్ణయము గావించుకొనినను ఫిన్లండు ప్రభుత్వమునకు చిక్కులు తప్పవని తోచుచున్నది. రష్యాతో సంధిచేసికొనిన ఉత్తర ఫిన్లాండులోని జర్మనుసేనలు జర్మనీకి తిరిగిపోవుటకు వీలుండదు. దీనిఫలితంగ ఫిన్లాండు సేనలలోని యువకులు కొందరు, శైతుపక్షమునకు చేరినవారు జర్మనులతో చేరి వేరొక ప్రభుత్వవర్గమును రోవనీమి నగరంలో స్థాపించి జర్మనుల సహాయంతో సివిల్ యుద్ధం ప్రారంభింపవచ్చును. సైనికవర్గములలో జెనరలు మానరుహీంగారికి గొప్ప పలుకుబడియున్నను ఈపరిణామమును వారు కూడ నివారింపజాలరని తోచుచున్నది. ఈ నాలుగు వారములనుండి ఫిన్లాండు నాయకులు ఉత్సాహముతోను పట్టుదలతోను సంధి రాయబారములు సాగింపకుండుట, కిదియే కారణము. సంధిప్రయత్నములు మానుకొని యుద్ధము సాగింప ఫిన్లాండు ప్రభుత్వమువారు నిర్ణయించుకొనినఫిన్లాండులోని కార్మికవర్గములలో అశాంతి అధికమగుట తథ్యము. ప్రభుత్వ నిర్ణయమును అన్నివిధముల కార్మికులు ప్రతిఘటించెదరు.

తుది హెచ్చరిక

నేటిదినం బి. బి. సి. ద్వారా సంధి షరతులను అంగీకరింప వలెనని ఫిన్లాండు ప్రజల నుద్బోధించుచు తుది హెచ్చరిక గావింపబడెను. సంధి షరతుల నిరాకరణ ఫిన్లాండు జాతి విచ్ఛిత్తుకు దారితీయుననియు, సంధి షరతులు అంగీకరింపబడిన ఫిన్లాండు రాజ్య స్వతంత్ర రాజ్యంగ నిలచి యుండుననియు ఈ హెచ్చరికలో తెలుపబడెను.



బుతిడాంగ్ ఉత్తరమున తీవ్రపోరాటం

రజాబిల్ ప్రాంతమున మిత్రసేనలు మరికొన్ని స్థలాలు ఆక్రమించెను

న్యూఢిల్లీ, మార్చి 15:

రజాబిల్ ప్రాంతమునకు తూర్పున యీరాత్రియున మిత్రసేనలు మరికొన్ని బలమైన శత్రురక్షణ స్థలాలను నిన్న ఆక్రమించుకొన్నవని మిత్ర కార్యాలయ ప్రకటన తెలుపుచున్నది. బుతిడాంగుకు ఉత్తరమున హోరాహోరిగా పోరాటం సాగుతూ అందు కొంత ముష్టియుద్ధం కూడా జరుగుచున్నది ఆ ప్రదేశంనుండి శత్రువును తరిమివేయుటకు మిత్రసేనలు చేసిన యత్నంలో 120 మంది జపానుసైనికులు హతులైరి.

బుతిడాంగు గ్రామానికి చుట్టూ అక్కడక్కడ శేషించిన కొందరు శత్రుసైనికుల ప్రతిఘటనను మనసైనికులు గెలిచి వారిని నిర్మూలించుచున్నారు.

కలదాన్‌లో ఉభయపక్షముల పహారా చర్యలు సాగెను.

చిన్ కొండల ప్రదేశమున శత్రుసేనలు మన కుడిభాగమున ముంగుకు చొచ్చుకొని వస్తున్నవి. టిడింప్రాంతమున శత్రుసేనలతో సంఘర్షణలు జరిగెను. మనసేనలు అనేక జపానుదాడులను తిరుగగొట్టినవి. ఉత్తర బ్యాంగ్లాలో చైనాసేనలు నిలుకడతో ముందంజ వేస్తూ హుక్వాంగు లోయలో వాలాబం నుండి శత్రువును వెనుకకు నెట్టుచున్నవి.

సంప్రాబంవద్ద హెర్ట్జు కోట ప్రాంతములో శత్రువు సాగించిన రెండుదాడులు విఫలమయ్యెను. అ. ప్రె.

బెంగాలులో మద్యపాన నిషేధము

కలకత్తా, మార్చి 15:

బెంగాలు ప్రభుత్వమువారు అధమపక్షము గ్రామసీమలలోనైనను మద్యపాన నిషేధమును ప్రవేశపెట్టకపోయిన విషయమును చర్చించుటకు ప్రతిపక్షవర్గమువారు ఎకైస్ డిమాండులో ప్రతిపాదించిన కోతి తీర్మానము నేడు బెంగాల్ ఎసెంబ్లీలో 109-92 వోట్లచే నిరాకరింపబడెను. ఇన్నివోట్లు ప్రస్తుత సమావేశములో ప్రతిపక్షవర్గమువారి కెన్నడును వచ్చియుండలేదు. 19 మంది బిరోపేయ సభ్యులు ప్రభుత్వ పక్షమున వోటుచేసిరి. తమ కిన్నివోట్లు వచ్చినందుకు ప్రతిపక్షవర్గమువారు హర్షధ్వానములు గావించిరి. అ. ప్రె.

మాన్‌స్టీన్ సేనకు దిగ్బంధనం

యుక్రేనులో నాజీ తుదిశిబిరాలకు ఉపద్రవం

మాస్కో, మార్చి 15:

రష్యను సైనికవాహినులు యుక్రేనులో రుమేనియాపై సాగిస్తున్న విజృంభణవల్ల డినీపరు మలుపు దక్షిణమొనలో యున్న మరొక జర్మనుసేన నిర్మూలన కార్యం యిపుడు ప్రారంభమైనది. రష్యనులు నిపుణతతో కొన్ని సెలలుగా సాగించిన వ్యూహము వల్లను హఠాత్తుగా జరిపిన బలమైనదాడుల మూలమునను చాలాకాలంనుండి జర్మనులు గట్టి పరుచుకొని యుండిన రక్షణస్థావరములను వారు వదలవలసివచ్చెను. ఇక్కడి భీకరయుద్ధంలో 10 వేల జర్మనులు హతులైరి. 4 వేలమంది ఖైదీలుగా చిక్కిరి.

నికోలేవు సమీపమున తూర్పు దిశలో ఇపుడు సాగుచున్న సంకులసమరము నాజీలకు అత్యంత అపాయకరముగా పరిణమించేలాగున నున్నది. అచ్చటి జర్మనుసేన ఫట్టుదలతో పోరాడి బుగ్ నదిని దాటుకొని ఉపసంహరింపగలిగితే తప్ప ఆ సైన్యమునకు ప్రమాదం తప్పదు.

నల్ల సముద్రంనుండి ఫిన్లాండు సింధుశాఖ వరకు గల జర్మను రక్షణలు తొందరగా శిథిలమై పోతున్నవి. ఒడెస్సా నికోలేవులకు యుక్రేనులో మిగిలిన 6 జర్మను శిబిరాలలో నాలుగింటికి యిపుడు ప్రమాదం హెచ్చి యున్నది.

నికోలేవుకు, ఇంగులెట్సు నదికి మధ్య రష్యనులు బిగించిన ఉచ్చునుండి ఒక జర్మను సైనికుడైనా తప్పించుకోలేక పోయెను. ఈవలయము దాదాపు 20 మైళ్ల పొడుగూ 10 లేక 15 మైళ్ల వెడల్పుగలదై యున్నది. రష్యనులు ఉత్తరమునను, పశ్చిమమునను జర్మను శ్రేణిని చొచ్చుకొని పోతూ తమ వలయములో చిక్కుకొన్న జర్మనులను హతమార్చుచున్నారు. సోవియటు విమానాలు కూడా అక్కడి జర్మనుపై న్యాలపైత్రీవ్రంగా దెబ్బతీస్తున్నవి.

ప్రోస్కురోవు ప్రాంతంలో జర్మనులు అన్నిటికి తెగించి తిరుగుదాడులు సాగిస్తున్నట్లు ఇజ్వెస్టియా పత్రిక దెలుపుచున్నది. నికోలేవు జర్మనులకు నష్టమైన స్థలం ఏర్పడవచ్చును



ప్రభుత్వపక్షమునకు మరొక పరాజయం

దేశరక్షణచట్ట నిబంధనల దుర్వినియోగంపై తీవ్రవిమర్శ

భారత శాసనసభలో నేషనలిస్టుపార్టీ కోత తీర్మాన ఆమోదం

న్యూఢిల్లీ మార్చి 15: ఆర్థిక డిమాండులపై నేడు జాతీయపక్షం వారు ప్రతిపాదించిన కోత తీర్మానం 9 వోట్ల మెజారిటీతో నెగ్గింది. ఇండియారక్షణ చట్ట దుర్వినియోగంను విమర్శించుటకే కోతతీర్మానం, హోండిపార్టుమెంటు డిమాండును 100 రూపాయలకు తగ్గించవలసిందని, ప్రతిపాదింపబడినది. గత రెండురోజులలో మాదిరే నేడున్నూ అసెంబ్లీలోని ప్రతికూలపక్షములన్నీ చేరి ప్రభుత్వమునకు 44 వోట్లకంటే ఎక్కువ రాకుండా చేసినారు. నామినేటెడ్ సభ్యులు యస్. యం. జోషీగారుకూడా అధికారుల చర్యలను తీవ్రంగా విమర్శించిరి.

రాజకీయమైన కేసులలో ముద్దాయిల తరఫు వాదిస్తున్నారన్నంత మాత్రాన న్యాయవాదులను చెరబట్టారు. ప్రభుత్వం వారు 26 వ నిబంధనను తిరస్కరించినందుకు శివనాథ బెనర్జీ కేసులో ఫెడరల్‌కోర్టు న్యాయమూర్తులు ప్రభుత్వపైఖరిని గట్టిగా నిరసించారు. భారతరక్షణ నిబంధనలు తమ తమ కాళ్ళను చేతులను కట్టివేశాయనీ, న్యాయప్రాంగణంలో చెరిసేపాలు సాగనియ్యమనీ అల్లాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మండలించాడు. లాహోరు హైకోర్టులో పద్మవాలా కేసు జరుగుతూంటే న్యాయమూర్తులున్నచోటనే పోలీసుల దుండగాలు మితిమీరి అందరికి హడలెత్తిపోయింది. అడ్వొకేట్ జనరల్‌కు న్యాయమూర్తులకు జరిగిన వుత్తరప్రత్యుత్తరాలే సెన్సారైగైర్ హాజరైనయి జాబులు చేరాలంటే ఒక సబ్ ఇన్స్పెక్టరు కరుణా కటాక్షాలపైన ఆధారపడాలా అని ప్రధాన న్యాయమూర్తి అడిగాడు (సిగ్గుసిగ్గు అని కేకలు) ప్రభుత్వంవారుశాసనసభనేగాక, న్యాయస్థానాలనుగూడాఖిక్కరిస్తున్నారని అదలించాడు. ఆయన కాంగ్రెసువాడు కాడే. బ్రిటిషువాడేసే. ఇంగ్లండులో వలె ఇక్కడనుగూడా ఈ సందర్భంలో సలహా సంఘం లేర్పరచాలి.

శ్రీ ఎన్, ఎం. జోషి

ఇంగ్లండులో తప్పుచేస్తేనేగాని అరెస్టు చెయ్యటానికి లేదు. ఇండియాలో తప్పూ లేదు ఒప్పూలేదు భారత రక్షణ అని చెప్పి ఎవరినైనా పట్టుకుపోవచ్చు. పౌరసత్వహక్కుల సంరక్షణ సంఘం అధ్వర్యాన సభ చెయ్యాలంటే పోలీసు కమిషనరు అనుమతిని తీసుకోవలెనని నాకు హుకుం వచ్చింది. నిరంకుశపరిపాలన అవిచ్ఛిన్నంగా సాగటానికే ఈ నిబంధనలను ప్రభుత్వం వుపయోగించుకుంటున్నారు. అందువల్ల ఈ ఘోరాలను విచారించటానికి శాసనసభ్యుల వుపసంఘాన్ని ఒకదాన్ని నియమించడం న్యాయం.

జనాబ్ యామిన్‌ఖాన్

స్టేట్‌కౌన్సిలు సభ్యులు హౌన్సీన్ ఇమాంగారిపైన యీ జిల్లా మేజస్ట్రేటు ఫలానిరోజున ఇన్నిగంటలకు హాజరుగావాలని భా. ర. ని. క్రింద బుద్ధిలేని వుత్తర్వు జారీ చేశాడు. ఎందుకు? యుద్ధపత్రాలు ఆయన కొనందుకు, కొనవద్దని ప్రోత్సహించినందుకు (సిగ్గు సిగ్గు అని కేకలు)

గ్రిఫిత్సు:— ఎందుకు ప్రోత్సహించాలి (వద్దంటే తప్పా అని కేకలు).

యామిన్‌ఖాన్:—డబ్బు దాచుకోవాలని నా మిత్రుడు నన్ను సలహాఅడిగినే యుద్ధపత్రాల్లో దాచుకొనవద్దని చెప్పటానికి నాకు హక్కువుంది. గ్రిఫిత్సుగారు మళ్లీ అడ్డురాగా నా ఐరోపియ పక్షసోదరులు యుద్ధాపత్రాల్లో ఎంతి నిల్వచేశారని యామిన్‌ఖాన్ గారెత్తి పాడి చేటప్పటికి అంతాగొల్లున నవ్వారు.

వీపులపై బరువులు మోయించారు

అలిఘర్ జిల్లాలో ఒకానొక గ్రామంలో యుద్ధపత్రాలు కొనమని నిర్బంధించగా అదివరకే కొన్నామని చెప్పిన గ్రామవాసులను వంగమని వీపులపై ప్రభుత్వోద్యోగులు బరువులుపెట్టిన సందర్భాలను రామరత్నం ప్రస్తావించారు. 2 వ పేజీ చూడుడు

మిలిటరీలారీకి ప్రమాదం

ఒకడు మరణించెను - చాలమంది గాయపడిరి

పూనా, మార్చి 15:

భారత సైనికులను గొంపోవుచుండిన ఒక మిలిటరీ లారీ నేటి ఉదయము పూనా ఆర్సెనల్ రోడ్డువద్ద తల్లక్రిందులయ్యెను. ఒకడు మరణించెను, చాలమంది గాయపడిరి. అ. ప్రె.

ఐర్లాండుపై ఆర్థికపు టాంక్షలు

బొగ్గు, పెట్రోలు ఎగుమతులు నిషేధింపబడునా?

లండను మార్చి 15: బ్రిటిషు ప్రభుత్వమువారు ఐర్లాండుపై ఆర్థికపు టాంక్షలను అమలు జరుపవచ్చుననియు, బొగ్గు, పెట్రోలు, లేయాకు ఎగుమతులను నిషేధింపవచ్చుననియు ఒక ప్రత్యేక విలేఖరి తెలుపుచున్నాడు.

నిన్నటిదినం కామన్సుసభలో చర్చిలుగారు మాట్లాడుచు దక్షిణ ఐర్లండును ఖేటా చేయుటకై అవసరమగు చర్యలు తీసికోబడుననియు, బ్రిటను ఐర్లండులమధ్య రాకపోకల నిషేధం ఈ విధానంలో మొదటి చర్యయనియు చెప్పియుండిరి. ఆర్థికపు టాంక్షలనుకూడ బ్రిటిషుప్రభుత్వమువారు అమలు జరుపవచ్చునని కొందరు అభిప్రాయపడుచున్నారు.

జపాను జర్మనీలకు దబ్లినునుండి ఎట్టి రహస్యములు చేరకుండునట్లు ఈర్ రాజ్యమును ఖేటాయింపుచేయ తగు కఠినమగు చర్యలు తీసికొన బ్రిటిషుప్రభుత్వమువారే గాక సైనికాధికారులుకూడ ఆలోచనలు జరుపుచున్నట్లు తెలియుచున్నది. బ్రిటను ఉత్తర ఐర్లాండులనుండి ఈర్ రాజ్యమునకున్న టెలిఫోను సౌకర్యాలు పూర్తిగ తీసివేయబడునని తోచుచున్నది. ఈ వారమునుండి ఉత్తర ఐర్లాండునుండి ఈర్‌కుపోవు లేఖలు సెన్సారుచేయబడునని కూడ తెలియుచున్నది.

కేపుటవును, మార్చి 15:

ఈర్ తాటస్థ్యమునకు భంగము కలుగకుండుటకై డి వేలరా గారు అవలంబించుచున్న విధానమును ప్రశంసించుచు, దక్షిణాఫ్రికా ఆపోజిషను వర్గమువారు, దక్షిణాఫ్రికా ప్రజలలో పెక్కుమంది ఈ విధానమును ఆమోదించుచున్నారని నూనించుచు యూనియను పార్లమెంటులోని ఆపోజిషను నాయకుడు డాక్టరు మలానుగారు డి వేలరాకు నేటిదినం ఒక తంతివార్త పంపిరి.

నేటిదినం దక్షిణాఫ్రికా పార్లమెంటులో జెనరలు స్మట్సుగారు పై తంతివార్తను గురించి ప్రస్తావించి దక్షిణాఫ్రికా ప్రజలలో అత్యధికసంఖ్యాకులు డాక్టరు మలానుగారు తెలిపిన భావములకు ప్రతికూలులై యున్నారని ప్రకటించిరి.

ఐర్లండు పత్రికల వైఖరి

రూజ్‌వెల్టు కోరికను డి వేలరా నిరాకరించుటవల్ల విషమపరిణామం ఏర్పడునని

2-వ పేజీచూడుడు

వే. రామదాసుపంతులుగారి నిర్యాణం

సుప్రసిద్ధ జాతీయవాది: సహకారోద్యమానికి పట్టుగొమ్మ

మద్రాసు, మార్చి 16:

ప్రసిద్ధాంధ్ర కాంగ్రెసునాయకులు, ప్రముఖ న్యాయవాదులు, ఆంధ్ర హరిజనసేవక సంఘాధ్యక్షులు, స్టేటుకౌన్సిల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంధ్రమహాసభ పూర్వాధ్యక్షులలో నొకరును, సహకారోద్యమ అభివృద్ధికి అప్రతిమానంగా సేవచేసిన శ్రీ వేమవరపు రామదాసు పంతులుగారు నేటి వేకువజామున మైలాపూరులో తమ స్వగృహం 'ఫర్‌హాత్ బాగ్' లో పరమపదించిరి.

మరణసమయమున వారి కుమారులు, సతీమణి, కావలసినవారు అనేకులు దగ్గర నుండిరి.

శ్రీ పంతులుగారు రెండేండ్లుగా వ్యాధిగ్రస్తులై యుండి, దైనందిన రాజకీయములందు, తదితర ప్రజాహిత కార్యములందు ఎక్కువగా పాల్గొనుటలేదు. ఐనప్పటికి తమకు అత్యంతము ప్రియమైన సహకార సమస్యలను గురించి అప్పుడప్పుడు వ్రాయుట విరమించలేదు. దాదాపు ఇల్లు కదలలేని స్థితిలో నున్నప్పటికి సహకార పత్రికా ప్రచురణయందు అమిత ఆసక్తి చూపుచుండిరి. మరణించునప్పటికి 70 సంవత్సరములు దాటెను. ఈ శతాబ్దారంభంలో రాజధాని ముఖ్య పట్టణమైన చెన్నపట్టణములో తమ ప్రతిభా విశేషములను ప్రదర్శించి జీవిత సౌధము నందున్నత సోపానము లెక్కుటకు వచ్చిన కొద్ది ఆంధ్ర న్యాయవాదులలో శ్రీ పంతులుగారొకరు. వారు తమ అభీష్టసిద్ధినొందిరి. వీరి స్మారకార్థము సౌతిండియన్ కోఆపరేటివు ఇన్సూరెన్సు కంపెనీ, అన్యాంజనం లిమిటెడ్ నేడు మూసిరి.

జీవితవిశేషాలు

పరపతి సంఘాలు అంటూ అనగానే వేమవరపు రామదాసు పంతులుగారు జ్ఞాపకానికి వచ్చితీరుతారు. రామదాసు పంతులుగారు అనగానే యావదాంధ్రజాతికి పరపతి సంఘాలు అనేపి, వాటి అవసరం, వాటి విలువ, ఈ ఈ సంగతులను పంతులుగారు ఎలా ఎలా ప్రతికుగ్రామానికైనా సరే తెలివిడి చేసిన యిది ప్రస్ఫుటంగా కనబడింది. రామదాసు పంతులుగారి జీవితం పాలలో పంచదారవలె పరపతి సంఘాల చరిత్రలో లీనమైపోయింది.

కృష్ణాజిల్లా సంఘం, కృష్ణాజిల్లా సభ, కృష్ణాపత్రికలతో సన్నిహిత సంబంధం కలిగి ఉండేవారు ఆదిలో. సామాన్య ప్రజల, రైతుల అభివృద్ధికై నిరంతరం పరిశ్రమించి కృష్ణామండలం, ఆమూలంగా ఆంధ్రదేశం రాజకీయ జీవితానికి పునాదులు వేసి పెంచిన ఆదిపురుషుల్లో రామదాసు పంతులుగారొకరు. ఐతే-రామదాసు పంతు

2 వ పేజీ చూడుడు

అడ్వొకేట్ జనరల్ రాజీనామా

మద్రాసు గవర్నరుగారికి సర్ అల్లాడి జాబు

మద్రాసు, మార్చి 16: శ్రీ అల్లాడి కృష్ణస్వామయ్యగారు అడ్వొకేటు జనరలు వుద్యోగానికి రాజీనామా నిచ్చారు. గత ఆదివారం గవర్నరుగారికి రాజీనామా పంపారు. మదరాసు గవర్నరు నిన్న ఆమోదించారు.

వేవలి సెలవల అనంతరం జులై 10 వ తేదీనుంచి వీరి రాజీనామా అమలులోకి వస్తుంది. వీరు 15 ఏండ్లు ఈ వుద్యోగాన్ని నిర్వహించారు. ఇంతవరకూ ప్రభుత్వం తరఫు వాదించామనీ, ఇకముందు ప్రభుత్వానికి ప్రతిపక్షంలో వాదించటానికి తమ జవసత్వాలుడిగిపోలేదనీ, ఫ్రాంక్‌గా అన్నారు. నూత్న ప్రభుత్వం, నూత్న రాజ్యాంగవిధాన నిర్వహణల్లోనూ పాటుపడాలని అభిలాషవున్నదనీ దీనికి రాజకీయ కారణ లేమీ లేవనీగూడా అన్నారు.

వుద్యోగ వివరాలు

అల్లాడి కృష్ణస్వామయ్యగారి వయస్సు ఇప్పుడు 62. 1929 జనవరి 7 వ తేదీన వీరి వుద్యోగంలో ప్రవేశించారు. 1933 లో ఒక ప్రైవేటు కేసు సందర్భంలో వీరు లండనువెళ్లగా ప్రస్తుత మైసూరు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నాలుగు సెలలపాటు శ్రీ పాకాల వెంకటరమణరావు నాయుడుగారా వుద్యోగాన్ని నిర్వహించారు. తిరిగి రావటంతోనే మళ్ళీ వారు వుద్యోగంలో చేరారు. కొత్తచట్టం వచ్చాక 1937 ఏప్రిల్ మొదటి తేదీన తిరిగి మరికొంతకాలం అడ్వొకేట్ జనరల్‌గ నియమించబడి ఇంతవరకు ఈ వుద్యోగంలోనే వున్నారు. మద్రాసుప్రభుత్వం తరఫున ఫెడరల్‌కోర్టులో వాదించిన ఏ కేసులో గాని వీరు ఓడిపోలేదు.

గవర్నరు జాబు

గవర్నరుగారు అడ్వొకేట్ జనరల్‌గారి కొక జాబువ్రాశారనీ, అందులో వారు చిరకాలంఅడ్వొకేట్ జనరల్‌గచేసిన సేవను బహుధా ప్రశంసించారనీ తెలుస్తోంది. ప్రధాన న్యాయమూర్తి గూడా అల్లాడిగారి సేవను కొనియాడుతూ చాలా ప్రశంసించారట.

కొత్త అడ్వొకేటు జనరల్ ఎవరు?

శ్రీ పి. వి. రాజమన్నార్, శ్రీ వి. నోవిందరాజాచారి, కట్టి కృష్ణ మీనన్, కె. రాజా అయ్యర్, వి. ఎల్. ఎతిరాజు గారల పేర్లుతుదోద్యోగానికి సూచింపబడుచున్నవి.

లండను, మార్చి 15:

అమెరికను బాంబర్లు యీవారం మధ్య జర్మనీయందలి సైనికలక్ష్యాలపై దెబ్బతీసెనని ఒక ప్రకటన దెలుపుచున్నది.

S. S. S.

ఒక రోజు మీ కుమార్తెకు వివాహం అవుతుంది

కూతురి వివాహం అంటే పెండ్లి బహుమతికి

డబ్బు కావాలిసి వస్తుంది!

ఇపుడు రూ. 10/- లు

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్టులో దాచుకుంటే

12 సం॥రాలలో రూ 15/- లు అవుతుంది.

కాబట్టి తప్పక కొన్ని

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు కొనండి

S. S. S. 12



వేలము నోటీసు

తూర్పు గోదావరి జిల్లాబోర్డు

మేనేజిమెంటులోవున్న సత్రముల తాలూకు భూములు స్న 1354 ఫసలీ లగాయతు 1358 ఫసలీ ఆఖరుకు సాగుబడినిమిత్తం వేలం వేయబడును. భూములవివరములు, వేలంపాటవరతులు, వేలములు యేయే తేదీలలో యెచ్చట జరుగునదన్ని జిల్లాబోర్డు ఆఫీసులోగాని, లోకలుఫండు అసిస్టాంటు యింజనీయరు ఆఫీసులలో గాని ఆఫీసు వున్నరోజులలో ఆడిగి తెలుసుకొనవచ్చును

(సం.) బి. బి. సర్వారాయుడు,
ప్రెసిడెంటు, తూర్పు గోదావరి
డిస్ట్రిక్టుబోర్డు, కాకినాడ

వేలం నోటీసు

లేటు రావుబహద్దర్ పైండా వెంకట

చలపతిగారియెస్టేటుతాలూకు శ్రీపైండా చినరామకృష్ణయ్యగారి తరపున తూ॥ గో॥ జిల్లా అఫీషియల్ రిసీవరుగారి వాటాకు రాబడిన, యీ దిగువ వివరించిన ఆస్తులు పెంకుటియిల్లు, నివేశనస్థలములు, భూమిన్నీ. కాకినాడ మెయిన్‌రోడ్డున వున్నట్టిన్నీ. ప్రస్తుతం పసలపూడి సత్యంగారు అద్దెకు వున్నట్టిన్నీ, బులి వీరన్నగారియిల్లు అని పిలువబడే యింటివద్ద ది 20-4-1944 తేదీ లక్ష్మివారం ఉదయం గం. 11 లకు నావల్ల బహిరంగముగ వేలం వేయబడును. పాడ కొనదలచినవారు అచ్చట హాజరై కమీషనరుగారు వివరించిన వరతులకు లోబర్చి పాడుకోవచ్చును. సదరు వరతులు యితర విషయములు రిసీవరుగారి ఆఫీసులో ఎల్లప్పుడు తెలుసుకోవచ్చును.

వేలం వేయబడు ఆస్తులు

(1) తూర్పుగోదావరిజిల్లా కాకినాడలో మెయిన్‌రోడ్డున వున్నట్టిన్నీ మ్యునిసిపల్ 14-వ వార్డు నెం. 4826 రు గలిగినట్టిన్నీ బులి వీరన్నగారి యిల్లు అని పిలువబడే సుమారు 1237 చ॥ గజములు పరిమితి గల నివేశన స్థలం, అందుల పెంకుటియిల్లు, లోపల యిండ్లున్నూ సహా, హద్దులు తూర్పు:- ముత్తాహారి నివేశనస్థలంన్నూ, తీగల రంగనాయకులుగారి నివేశన స్థలమున్నూ, పడమర:-మెయిన్‌రోడ్డు, ఉత్తరం:-వాడికట్ట వారి యిల్లున్నూ, ముత్తాహారి నివేశన స్థలమున్నూ, దక్షిణం:-జొన్నవరపు వారి నివేశన స్థలంన్నూ జాయింటు సందున్నూ, సాలీనా మ్యునిసిపల్ యింటిపన్ను రు 155-2-0 ప్రస్తుతం నెల 1-కి రు 76-0-0 లు అద్దె వచ్చుచున్నది.

(2) కాకినాడ తాడివారి సందులో వున్నట్టిన్నీ మ్యునిసిపల్ 9వవార్డులో 2521రు గలిగినట్టిన్నీ, సుమారు 1022 చ॥ గజముల పరిమితి గల, కాళీ నివేశన స్థలం అందులో వున్న పెద్దిల్లు సహా. తూర్పు:-పెనుమాజి వీర్రాజు వగైరాల జాయింటు సందుస్థలం పడమర.-ఆత్మూరి రాజేంద్రమోహన లక్ష్మీ నరశింహారావు వగయిరాల జాయింటు సంగస్థలం. ఉత్తరం:- కొమరుషి వారి కాళీ స్థలంన్నూ, మండవిల్లివారి యింటి గోడ, దక్షిణం:-తాడివారి సందు, సాలీనా మ్యునిసిపల్ పన్ను రు 8-15-0 ప్రస్తుతం నెల 1-కి రు 7-0-0 లు అద్దె వచ్చుచున్నది.

3 కాకినాడ జగన్నాధపురంలో వున్నట్టిన్నీ మ్యునిసిపల్ 21 వ వార్డులో 7288 రు గలిగినట్టిన్నీ వసపాస్తవ బంగళా స్థలము అని పిలువబడే నివేశనస్థలంలో ఉత్తరపైపు చిగురున వున్నత్తరపు పరిహద్దు గోడమీద 100 అడుగులు మేర కొట్టగల సుమారు 8778 చ॥గ॥లు పరిమితిగల నివేశనస్థలమున్నూ అందులోవున్న పెంకుటియిల్లు షుమారు తూర్పు: గవర్నమెంటువారి స్థలం, పడమర హాస్పిటలురోడ్డు, ఉత్తరం: గవర్నమెంట ఆస్పత్రి స్థలం, దక్షిణం పైండా సూర్యనారాయణమూర్తిగారితాలూకు B, వాటా స్థలం, సాలీనా మ్యునిసిపాలిటీవారికి యివ్వవలసిన పన్ను యితర వాటాదార్లుతో పాటు విభజించుకోవలసియున్నది.

4. కాకినాడ తాలూకా పూరంగి తాలూకు నె 43 రు పట్టా సర్వే నె 77-1A, 77-1C రుల్లుగా వున్న జమీందారీశిరాయితీ మెర్క- యా7-44ట్లున్నూ, (సర్వే నె 77- B 0-53 ట్లు D. P. W. కాలవ అయిన మినహాయించినదైనవది) జమీందారీవార్కి గవర్నమెంటువార్కి యివ్వవలసిన సాలీనా భూమిపన్ను నీటిపన్ను రు 60-14-0 ల ప్రస్తుతం సాలీనాశిస్తు రు 90-0-0 లు వచ్చుచున్నది (కొంతిగామ పల్లపు శేవ్యంలో వున్నది)

కాకినాడ 13-3-44 | చిర్రా సూర్యనారాయణ బి. ఎ., బి. ఎల్., టి. ఎస్, రావుబహద్దర్ పైండా వెంకట చలపతి యస్టేటు, కాకినాడ

ద్వాదశ లవణ వైద్యము

12 మందులతో అన్నిరోగములను కుదుర్చుగల వైద్యవిధానము.
గ్రంథం వల రూ 1/-,
12 మందులు రూ 3/-లు.
హోలో మోపతి మెడికల్ హాల్,
కోటపాడు పోస్టు, చోడవరం (S. O.)
విశాఖపట్నంజిల్లా.

గంటల పంచాంగం

స్వభాను నం॥ ఫాల్గున బ॥ సప్తమి 1944 నం॥ మార్చి 17 శుక్రవారం

ఉ॥ స 10-38 జ్యేష్ఠ మ 3-7 వర్జ్యం రా 11-0 ల 12-34 కు.

బ॥ అష్టమి మార్చి 18 శనివారం

ఉ॥ అష్ట ఉ 9-30 మూల మ 2-34 వర్జ్యం సు 1-0 ల 2-34 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ ఫాల్గున బ॥ సప్తమి శుక్రవారము

కీ. శే. రామదాస్‌పంతులు

సుప్రసిద్ధాంధ్ర పుత్రులు నూ, అకలుషిత జాతీయవాదులు నైన శ్రీ వేమవరపు రామదాసుపంతులు గారు నేడు తెలవారగట్ల పరమపదించిరన్న ఆకస్మికవార్త యావదాంధ్రదేశాన్ని విషాదంలో ముంచి తిరుతుంది. రమారమి రెండు సంవత్సరముల నుంచీ శ్రీ రామదాసుగారు అస్వస్థులైయుండి, రాజకీయరంగంనుంచికూడా విరమించుకో వలసి వచ్చిన సంగతి అంద రెరిగినదే కాని, ఇంతలోనే వ్యాధి ఇంత త్వరగా పంతులుగారి ప్రాణాలు హరించుక పోతుందని సన్నిహితులైన బంధు మిత్రులకు సైతం తెలియకుండదు. శ్రీ రామదాసుపంతులుగారు 1873 లో కృష్ణాజిల్లా వేమవరమనేకుగ్రామంలో జన్మించి, మద్రాసులో ఉన్నత విద్యలందు, కొంతకాలం బందరులో న్యాయవాద వృత్తినవలంబించి, 1911 లో చెన్నపురి చేరి, నాడు మొదలు కొని ముప్పయి సంవత్సరాలు కేవలం స్వయంకృషివల్లనూ, స్వీయ ప్రతిభావిశేషంచేతనూ విశ్రాంతిగాని, అలసటగానీ యెరగని నిరవధికమైన పరిశ్రమద్వారా న్యాయవాదిగా, రాజకీయవాదిగా, ప్రఖ్యాతాంధ్ర నాయకులుగా పేరు పొందారు. కాని, వీటన్నిటిని మించి శ్రీ రామదాసుపంతులుగారు సహకారోద్యమానికి చేసిన సేవ అమోఘమైనది ముఖ్యంగా ఈ రాష్ట్రంలో సహకారోద్యమానికి శ్రీ రామదాసుపంతులుగారు జనకులని చెప్పవచ్చు. సహకారము, బ్యాంకింగు మొదలైన సమస్యలలో శ్రీ రామదాసుగారిని ప్రజలేగాక, ప్రభుత్వంవారు సైతం ప్రామాణికులుగ పరిగణించేవారు. శ్రీ పంతులుగారి కీశాఖలలో గల విషయపరిజ్ఞానమంత సువిస్తారము. ఆర్థిక, సహకారశాఖలలో వీరికబ్బిన పాండితీ ప్రతిభలే వీరికి అఖిలభారత విఖ్యాతిని ఆర్జించిపెట్టినవి.

స్వతస్సిద్ధంగా శ్రీ రామదాసుగారు వుద్రేక స్వభావులు కారు. ముందువెనుకలు చూడందీ, సాధకబాధకాలు ఆలోచించందీ ఏ వుద్యమాన్నిగాని చేపట్టేవారు కారు. నిర్మాణాత్మకమై, దేశాభివృద్ధికి దోహదమైన పనులన్నింటిలోనూ పాల్గొనేవారు. అందుచేతనే శ్రీ పంతులుగారు ద్రవ్యోత్పత్తికి సాధనమైన ప్రజాసంస్థలను అనేకం స్థాపించి తద్వారా ప్రజలను సేవిస్తూవచ్చారు.

శ్రీ రామదాసుగారు ఏ విషయాన్నయినా ఎంతటి జటిల సమస్యనైనా సరే కూలంకషంగా, ఆమూలాగ్రంగా పరిశీలించి, దాని గుట్టు మట్టు లన్నిటినీ శోధించి, ప్రజ్ఞతోనూ, సమర్థతతోనూ వాదించే వారు. ఇందు చేతనే కాంగ్రెసు శాసనసభా కార్యక్రమంలో వీరి వాదనై పుణ్యమూ, వ్యవహారజ్ఞానమూ విశేషంగా తోడ్పడుతూ వుండేవి. ఆంధ్రమహాసభకు, ఆంధ్రరాష్ట్ర హరిజనసేవక సంఘానికీ అధ్యక్షులై ఈసంస్థలకు వీరు చేసిన సేవలు గణనీయమైనవి. శ్రీ రామదాసుపంతులుగారి మాతృభాషాభిమానం వారి ఆంగ్లభాషా విశారదతకు తక్కువైంది కాదు. స్వభాషలో తమ అభిప్రాయాలను సూటిగా ప్రకటించ గలగటమే గాక, తెలుగులో చక్కని వ్యాసములు వ్రాయగలిగి వుండేవారు. ఈ విధంగా అనేక విధాల శ్రీ పంతులుగారు ఆదర్శప్రాయులుగ చెప్పదగినవారు. ప్రభుత్వాన్ని ఆశ్రయించినట్టయితే వీరు ఉన్నతోన్నత పదవుల నలంకరించ జాలినవారు. ఇచ్ఛామాత్రంగా వీరి కెన్నెన్ని బిరుదులో వచ్చిపడేవి. కాని, తమ మనోధర్మం ప్రకారం, నిరాడంబరంగా దేశసేవజేయటమే పరమావధిగా పెట్టుకున్నారు. ఇట్టి శ్రమశీలురను, ఇట్టి ప్రతిభాయుతులను కోల్పోవటం ఆంధ్రుల దురదృష్టం. శ్రీ పంతులుగారి కుమారులకూ, బంధుమిత్రులకూ మామనః పూర్వక సానుభూతిని అందజేస్తున్నాము. పరమేశ్వరుడు శ్రీ పంతులుగారి ఆత్మకు శాశ్వతమైన శాంతినిడుగాక!

ఓం శాంతి, శ్శాంతి, శ్శాంతిః.

బ్రాడుగేజి ఇంజనులు

మన దేశంలోనే తయారు కావలెను

స్టేటు కవున్సిలులో తీర్మానా మోదము

న్యూఢిల్లీ, మార్చి 15:

బ్రాడుగేజి ఇంజనుల నిర్మాణము భారతదేశంలోనే జరుగవలెనని పండిత హృదయనాథ కుంజ్రూగారి తీర్మానము విభజన లేకనే ఆమోదింపబడెను.

సర్ ఎ.పి. పాత్రో, హుసేన్ ఇమామ్, కలీకార్ మొదలైనవారు తీర్మానమును బలపరచుచూ మాట్లాడిరి.

ప్రభుత్వము తరపున యుద్ధ ప్రయాణశాఖ కార్యదర్శి సర్ ఎస్. ఎస్. రాయిగార మాట్లాడుచూ ఈ తీర్మాన ఉద్దేశమును ఆమోదించుచున్నామనియు, కాని అవసరమైన యంత్రసామగ్రిని ఇపుడు రప్పించుట కష్టమనిరి. సాధ్యమైనంత త్వరలో యంత్రశాల నిర్మించి పని సాగింప ప్రయత్నించెదమని ప్రయాణశాఖ సభ్యుడు సర్ ఎడ్వర్డు బెంథాలుగారు తెలిపిరి. పిమ్మట తీర్మానం ఆమోదింపబడెను. అ. ప్రె.

ఆర్థ విచారణ శాఖ

డైరెక్టరు నియామకం

ప్రస్తుతమున్న అతని ఉద్యోగ కాలం పూర్తియైనప్పుడు ఆస్థానే భారతీయుడు నియమింపవలెనని వి. వి. కలేకర్ గారు తెచ్చిన తీర్మానమును స్టేట్ కౌన్సిలు తృణీకరించెను.

నేటి భారత పారిశ్రామికస్థితిని సమీక్షించి పారిశ్రామికంగా దేశం త్వరలో అభివృద్ధి చెందుటకుగాను మార్గమును సూచించే నిమిత్తం ఎక్కువమంది అనధికార భారతీయసభ్యులు ఉండి అనధికార భారతీయ సభ్యుడొక నధ్యక్షుడుగాఉండి సంఘాన్ని నియమించాలని పండిత హృదయనాథ కుంజ్రూగారి తీర్మానమును ప్రతివాదించారు. ప్రభుత్వసభ్యుని కోరికమీద చర్చ వచ్చేసమావేశంవరకూ వాయిదా వేయబడింది.

న్యూఢిల్లీ, మార్చి 15:

జి. ఎస్. బెంతీలాలుగారు వేసినప్రశ్నకు సమాధానమిచ్చుచు, అమెరికా ప్రభుత్వంవారు యీ దేశములో రిజర్వుబ్యాంకు ద్వారా బంగారమునుఅమ్మి, రిజర్వుబ్యాంకు ఇంపీరియల్ బ్యాంకులకు డాలర్లను అమ్మితేమి కొనుగోలుకు కావలసిన రూపాయలను సంపాదించు కొంటున్నారు, అని ఆర్థికశాఖా కార్యదర్శి సి. డబ్ల్యు. గాడ్ఫ్రే చెప్పారు. ఇతర దేశములలోకంటె ఈ దేశములో బంగారము మార్కెటుధర ఎక్కువగా నున్నదని మరొకప్రశ్నకు సమాధానమిచ్చారు.

మద్రాసుదగ్గర అడయారులో సైనికులు కొందరు స్త్రీలను హింసపెట్టిన సంగతిని గురించి యువరాజ దత్తసింగ్ గారు వేసిన ప్రశ్నకు సమాధానమిచ్చుచు ఆ పనిచేసినది సైనికులే యనునది తేలలేదనియు, దానిని గురించి పరిశోధనము జరుపుచున్న పనియు సర్వసేనాధిపతి చెప్పిరి. అ. ప్రె.

మరొక ఓటమి

1-వ పేజీ తరువాయి

హెచ్చు డబ్బుకోసమా?

నందిగామ తాలుకా తహసీల్దారు పుట్టింత అని వసూలు చెయ్యవలసిందిగ జారీ చేసిన సర్క్యులరును (ఇది-ఆంధ్రపత్రికలో ఇదివరకు ప్రకటితమైంది) వుదహరిస్తూ శ్రీ గద్దె రంగయ్యనాయుడుగారు ప్రభుత్వంవారి సస్యాభివృద్ధి కార్యక్రమం పంటలు పెంచటానికా లేక పండిన పంటలపై ప్రజల నుండి డబ్బు గుంజుకోవటానికా అని గద్దించి అడిగారు.

హోంమెంబరు సమర్థన

హోంమెంబరు సర్ రెజినాల్డు మాక్సువెల్‌గారు చర్చకు ఇల్లా సమాధానం చెప్పారు:-ఇండియా వదలిపోయే పూర్వం, ఇల్లాంటి చర్చలో పాల్గొనటం నాకు సంతోషంగా వుంది. ("ఇండియా వదలిపో" అని అనటం ఇంక సెరంగాదా అని ఒకరన్నారు) ముఖ్యంగా పార్లమెంటరి బోర్డువారి అనుమతిని తీసుకొని కాంగ్రెసు పార్టీ వారు కడ్డ హాజరవటం నాకు మరీ సంతోషంగా వుంది. యుద్ధకాలంలో ప్రభుత్వం సాగాలన్న ఇల్లాంటి చట్టాలు అవసరం. యుద్ధమారంభమైనప్పటినుంచి భా. ర. చట్టసంబంధనల క్రింద శిక్షపడిన కేసుల మొత్తం 94,500 ఇందు 43,500 రాజకీయమైనవి కావు. జనవరి 1 వ తేదీనఁదీనిక్రింద శిక్ష ననుభవించేవారిసంఖ్య 8,972. విచారణలేకుండా వున్న నిర్బంధితులసంఖ్య 5,000. అదివరకు 17,75.2, మంది వుండేవారు. సలహాసంఘాల అవసరం ఇప్పుడు లేదు. అవసరమైన స్థలాల్లో ప్రభుత్వమే కేసుల పునర్విమర్శ చేస్తువుంటారు. వ్యక్తిగతమైన వుద్యోగులకుగాక రాష్ట్రీయప్రభుత్వాలు ఈ సేరాలు చేశాయనటాని కింతకన్న బలమైన కారణాలు చూపించాలి. (బహుశా అని కేకలు) ఈ చట్టాన్ని అమలుజరిపి విధ్వంసక చర్యల నాపియుండకపోతే మూడవ కాసుబండిలో ప్రయాణంచేసి, 1 వతరగతికి వాజీలకు రెండురెట్లు ట్రావెలింగ్ అలవెన్సులు తీసుకొని, గౌరవసభ్యులు నుమ్మల్ని తూర్పార బట్టడానికిక్కడ రావటానికి అవకాశమేవుండేదికాదు. (నవ్వు) రాష్ట్రాలలో శాంతి భద్రతలు వుండాలంటే యీ అధికారాలు రాష్ట్రాలకే వుండాలి ఏవో బరటి రెండు వుదాహరణలు చూపి గోత తీర్మానం తేవటం సబబుకాదు.

అబ్దుల్ కయూంగారు ప్రభుత్వ సభ్యుల నిర్లజ్జను ఖండిస్తూ యెన్నికల్లో ఓడిపోయి నవార్లను పిలిచి వుద్యోగాలిచ్చి వూరికే వుద్యోగాన్ని పొడిగిస్తూ కూర్చోవటానికిని 20 అభిశంసన తీర్మానాలు వచ్చిన మమ్మల్ని కొదన్నట్లు రాగా ఇంచటానికి గాని ఇంగ్లండులో సాధ్యమా అని అడిగారు. భారతజాతీయతను మట్టుబెట్టి బ్రిటిషు సామ్రాజ్యానికి శ్రీరామరక్షగా వటానికే భారత రక్షణ చట్టం వచ్చిందన్నారు.

53-44 ఓట్ల వ్యత్యాసంతో గోత తీర్మానం ఆమోదించబడింది.

నిమ్నజాతుల సౌకర్యాలు

న్యూఢిల్లీ, మార్చి 15:

యుద్ధానంతరం నిమ్నజాతులకు చెయ్యవలసిన సౌకర్యాలనుగూర్చి రా. బ. ఎన్. శివరాజుగారు తెచ్చిన కోత తీర్మానంపై కేంద్ర శాసనసభలో ఇవాళ చర్చజరిగింది. పతిపాదకులు తమజాతి అభ్యుదయానికొరకు ధి నేర్పరచాలన్నారు. ఈచర్చకు చాల మంది సభ్యులు హాజరైనందుకు హుసేన్ భాయి లాలీగారు వగచారు. ప్యారీలాల్ కపిల్‌గారు ప్రతిపక్ష సభ్యులు నిమ్నజాతులకు ద్రోహం చేశారన్నారు. ఎన్. ఎమ్. జోషీగారు దళవర్గీకరణాళిక కావాలన్నారు. అబ్దుల్ కయూంగారు ప్రతిపాదకులకు పూర్ణమైన సానుభూతి నిల్లడించారు. పండిత మైత్రాగారు నిమ్నజాతుల ఎడ సానుభూతి పెల్లడిస్తూ గ్రామ ధర్మాన్ని దూషించి ప్రయోజనం లేదన్నారు.

సర్ రామస్వామి మొదలియారుగారు నిమ్నజాతుల్యుద్ధరణకు ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహింపవలసినదే, విద్యారోగ్య విషయాలన్నిట్లో నిమ్నజాత్యభ్యుదయానికి తోడ్పడుతూ మున్నారు.

యామిన్ ఖాన్‌గారు మాట్లాడాక చర్చలోనే కోత తీర్మానం ఆగిపోయింది.

ప్రశ్నలు

మరొకప్రశ్నకు ప్రత్యుత్తర మిచ్చుచు 1944 సంవత్సరం జనవరి 1 వ తేదీనాటికి ఒక్కొక్క రాష్ట్రంలో ఎర్పరంపబడుచున్న డిటెన్యూల సంఖ్యను హోంమెంబరు తెలిపిరి. మొత్తంమీద డిటెన్యూలసంఖ్య 7710 యనియు కాంగ్రెసు ఉద్యమము పంచభ్రష్టుల శిక్షింపబడి ఇంకను శిక్షలనుభవించుచున్నవారి సంఖ్య 14133 యనియు హోంమెంబరు తెలిపెను.

యుద్ధము ప్రారంభమైనప్పిమ్మట మొత్తం మీద 21 వేల మందిపై డిటెన్షను ఉత్తర్వులు జారీచేయబడెననియు వీరిలో 18400 మందిపై ఉత్తర్వులు 1944 సం॥ జనవరి 1 వ తేదీనాటికి రద్దుచేయబడినట్లు తెలుపబడెను.

అఖిలభారత కిసాన్‌సభ

అష్టమ సమావేశం సమాప్తం

నాయకుల విడుదలగురించి తీర్మానం

(మా ప్రత్యేక విలేఖరి)

బెజవాడ, మార్చి 15:—

నేడుదయం ఒక గంటసేపు కేంద్ర కిసాన్ కాన్సిల్ సమావేశం జరిగిన పిమ్మట విషయ నిర్ణయసభ సమావేశమై "చెరుకుసమస్య, అధికాహారోత్పత్తి, రాయలసీమ షామనివారణ" మున్నగు విషయములపై తీర్మానములు గావించిరి.

రాబోవు సమావేశమును తమతమ రాష్ట్రములందు జరుపదలచితి మని బెంగాల్, కేరళరాష్ట్రముల ప్రతినిధులు తెల్పిరి. చివరకు కేరళరాష్ట్రమునందు జరుపుటకు నిర్ణయింపబడినది.

సాయింత్రం అయిదుగంటలకు మహాసభ సమావేశం జరిగింది. దాదాపు 60000 మంది ప్రేక్షకులు, ప్రతినిధులు హాజరైరి. విషయనిర్ణయసభలో ఆమోదింపబడిన తీర్మానములన్నియు తిరిగి మహాసభలో ఆమోదింపబడినవి.

బుబుసు సాంబమూర్తిగారి సందేశం

మద్రాస్ అసెంబ్లీ మాజీస్పీకరు బులుసు సాంబమూర్తిగారు తెలుగులో టెలిగ్రాఫు పుపన్యసించారు.

ఈ సమయంలో ప్రత్యేక సందేశం అనేది అనవసరం. భారతదేశానికి అధికారము యిచ్చే విషయంలో బ్రిటిష్ పార్లమెంటు మౌనము శోచనీయము. భారతదేశానికి గనుక స్వతంత్రం చేసినట్లయితే ప్రపంచం అంతటా శాంతి ఏర్పడుతుంది. తమ ప్రస్తుత వైఖరి తమకే నష్టమని బ్రిటిష్ పార్లమెంటు తెలుసుకోవలెను. నాయకులనవదలి. భారతీయులకు గనుక అధికారమిచ్చిన ఆహారసమస్య పరిష్కరింపబడి తీరుతుంది. అని బులుసు సాంబమూర్తిగారు తమసందేశములో తెలిపిరి.

కిసాన్‌సభలో కమ్యూనిస్టు ప్రాపకం

పీపుల్స్‌వార్ పత్రికకు చెందిన అధికార కమ్యూనిస్టు ప్రాపకం కిసాన్ సభలో ఎక్కువగా ఉందనే ఆరోపణను ఖండించారు. కమ్యూనిస్టు పార్టీకీ, కిసాన్‌సభకు భ్రాతృప్రేమ ఉందన్నారు. దేశంలో విమోచనగల్గినట్లు ఏర్పడి శత్రువు భారతదేశంపై దండెత్తడానికి భాంపాదిఉన్నప్పుడు కిసాన్‌సభ కమ్యూనిస్టు పార్టీ, సరియైనట్టి ఒకేధోరణిని అనుసరించారు అనీ, దేశస్వాతంత్ర్యంకొరకు సంయుక్తపోరాటమును సాగించుటకు అందరూ ఏకముకావలెనని హెచ్చరించిరి. ఆగస్టు అల్లరులను నిరసించి అది స్వాతంత్ర్య సంపాదనకు మార్గంకాదని కిసాన్ సభ కిసాన్‌లకు హెచ్చరించిందనీ, అదే సరియైనపంథా గనుక రైతుసంఘ సభ్యత్వం కిరవలక్షలనుంచి అయిదు లక్షలకు పెరిగిందనీ వీరు చెప్పున్నారు.

నాయకుల విడుదల తీర్మానం

తరువాత నాయకుల విడుదల చేయవలసిందని కోరుతూ ఒక తీర్మానం ఆమోదింపబడింది. మాజీ అధ్యక్షులు బంకిం ముఖర్జీగారు దాదాపు గంటసేపు నాయకుల విడుదల చేయవలసిందని ప్రభుత్వమును హెచ్చరించుతూ ఉపన్యసించారు.

ముఖర్జీగారు ముగించిం లేకవాత చాలా మంది ప్రతినిధులు ఈ తీర్మానం మీద ఉపన్యసించారు. కిసానులు లేకుంటె భారతదేశమే లేదన్నారు, యదునందన్ శర్మగారు.

అధ్యక్షులు స్వామి సహజానంద సరస్వతిగారు మహాసభను ముగించుకూ, అధిక సంఖ్యాకులుగా వచ్చి మహాసభను జయప్రదంగా జరిపించినందుకు రైతాంగమును అభినందించిరి. "కిసానుసభ జిందాబాద్" అను కేకలమధ్య ఆష్టమ అఖిలభారత మహాసభ సమావేశం ముగిసింది.

పశుప్రదర్శనం

బెజవాడ, మార్చి 15:

అఖిలభారత కిసాన్ మహాసభ సాంవత్సరిక సమావేశంలో ఆంధ్రరాష్ట్ర రైతు సంఘంవారి యాజమాన్యమున పశుప్రదర్శన జరిగింది. ఆంధ్రరాష్ట్రంలో నాల్గు మూలలనుండి జాతిగల పశువులు వచ్చినవి. వచ్చిన పశువుల సంఖ్య 8[illegible] పశువులను అందాలలో బహుమతులిచ్చారు. ఎక్కువపాలిచ్చే ఆవులకు దూడలకు బహుమానము లీయబడినవి. రయితునగరానికి యెదురుగావున్న బహిరంగ ప్రదేశంలో ప్రదర్శనము జరిగింది.

"సంట్లో సమూరాధ్వ"

బెజవాడ, మార్చి 15:

అఖిల భారత కిసానుసభా సమావేశము జరుగుచుండగా ఈవాళ సాయింత్రము ఒక దొంగను పోలీసువారు పట్టుకొని అరెస్టుచేశారు. బంకిం ముఖర్జీగారు ఉపన్యసించుచుండగా ఈదొంగ పక్కవారి పేటులోంచి పొంచిచూసి కూర్చుని కొట్టవేయబోతూండగా పట్టుబడ్డాడు. ఇతడు వారదొంగ కూడాడు.

సంస్కృతి ప్రదర్శనం

బహుమతుల పంపకం

4 బెజవాడ, మార్చి 16:

నేడుదయం 2000 మంది వాలంటీరులు సుందరయ్య, జోషి, అధికారిగార్ల ముందు కవాతు చేయుచు నడువగ వారు వందనములు గైకొనిరి. 15 మంది పురుషులు 6 మంది స్త్రీలు కమాండర్లుగా నుండి 60 వరుసలుగా నడచిన వాలంటరులకు నాయకత్వం వహించిరి.

నిన్నరాత్రి విజ్ఞాన ప్రదర్శనము, నృత్యము సంగీతపుకచేరీలు జరిగెను. బెంగాలు బొంబాయి ఆంధ్ర ప్రతినిధులు యిందు పాల్గొనిరి. ఆంధ్రజట్టుకి ప్రథమ బహుమతిని జోషిగారి కిచ్చిరి. కోటేశ్వరమ్మగారి అన్నింట సమిష్టి బహుమతి ముట్టెను. అక్కలి నృత్యం చేసిన ఉషా దేవికి (బెంగాలు) రెండవ బహుమతి ఒసంగబడెను. మోటూరి ఉదయం, పార్వతి, కోటేశ్వరమ్మగార్లకు బహుమతులు వచ్చెను.

నిన్నరాత్రి పృథ్వీశింగుగారు తమ జైలు అనుభవాల గూర్చి గంభీరోపన్యాసము నొసంగిరి.

కాసినోపై బాంబులు

లండను, మార్చి 15:

ఈ దినం వెలువడిన మిత్రకార్యాలయ ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

సముద్రతీరమున మనవారు తమ రక్షణకొంత అభివృద్ధిపరచి ఒక శత్రుస్థావరం నిర్మూలించారు. పంచమసేన, అష్టమసేన రంగాలలో పహారాచర్యలు చురుకుగా సాగెను.

అనేకవిమానాలు నేడు కాసినోపై బ్రహ్మాండమైన దాడిజరిపి మిక్కిలి బరువైన బాంబులను పడవేసెను. ఇంత ఉగ్రమైన దాడి యింతకు ముందెన్నడూ జరిగియుండలేదు. విమానదాడులు కాగానే బ్రిటిషు అమెరికను సైరంధ్రులు జర్మను స్థావరాల మీదికి వ్రేల్చబడెను. తరువాత మిత్రదళములు కాసినో ప్రాంతమునగల జర్మనులకు వత్తిడి యెక్కువ చేసెను.

ఐర్లండ్‌పై ఆంక్ష

1 వ పేజీ తరువాయి

కడచిన మూడు వారములనుండి ఐర్లండు ప్రజలు ఆందోళనపడుచుండిరి. కేవలము నాకపోకల నిషేధంతో ఈ వివాదము ముగియుటవల్ల ఐర్లండుప్రజల అలజడి తగ్గిపోయింది డివేలరాగారి మైత్రినిపూర్తిగ బలపరచుచు ఐర్లండు పత్రికలు వ్యాఖ్యానములు ప్రకటించినవి. ఈరాజ్యములోని ప్రజలందరు ప్రభుత్వమువారు అనుసరించుచున్న తాటస్థ్య విధానమును పూర్తిగా ఆమోదించుచున్నారనియు, కేవలం తాత్కాలిక లాభములకొరకుకాక దేశక్షేమమును దృష్టి యందుంచుకొనియే ఈ విధానం అనుసరింపబడుచున్నదనియు, ఈ తాటస్థ్యమువల్ల సంభవించు కష్టనిష్ఠురములను ధైర్యముతో పదుర్కొన ప్రజలు సిద్ధముగ నున్నారనియు ఐరిష్ ఇండిపెండెంటు పత్రికల్రాసినవి. కినలరా పక్షపు పత్రికలు ఈ విషయమై వ్యాఖ్యానమొనర్చుచు మూడు వెట్టుగారి కోరికను అంగీకరించుట రాష్ట్రపు ప్రజల సంఘర్షణా మోదమును పొందిన తాటస్థ్య విధానమునకు స్వస్తి చెప్పుటకు యుండెడిదనియు కెల్లినునుండి శత్రురాజ్యములకు రహస్యవార్తలు చేరుటకు వీలులేకుండునట్లు డివేలరాగారు తగు కట్టుదిట్టములుగావించియుండెదనియు, డబ్లిన్‌లోని శత్రు రాయబార వర్గములు పంపువార్తలన్నియు లండనుమార్గమునే పంపబడుచున్నవనియు వ్రాయుచున్నవి.

శత్రు రాయబారవర్గములు వారి ఏజంట్లుతమ దేశములకు రహస్యముగవార్తలను పంపుటకున్న సౌకర్యములనన్నిటిని డివేలరాగారు తీసివేసిరని లండనులోని అధికారులు కూడ అంగీకరించుచున్నారు. డబ్లిన్‌లోని సర్కారు ప్రతులకు స్టేమనును కూడ డివేలరాగారు ముసివేయించిరి.

డెయిలీ హెరాల్డు హెచ్చరిక

క్రోధావేశములో ఐర్లండుపట్ల ప్రతిక్రియలు సలుపపూనుకొనకూడదని హెచ్చరిస్తూ డెయిలీ హెరాల్డు పత్రిక ఈ క్రింది రీతి మనుసు చున్నది:—

ప్రస్తుత పరిస్థితులలో డివేలరా ప్రభుత్వమువారు అనుసరించుచున్న విధానం అధికమును నిరాకరించుచున్నను బ్రిటిషు ఆమెరికా ప్రజలు ఆగ్రహపరవశులై ప్రతిక్రియలకు పూనుకొనకూడదని మా హితము కేవలము సైనికరహస్యం అనుసరించు నిర్బంధమును తీసికొనుట ఉచితమగునుగాని ఐర్లాండుకు యుద్ధ సామగ్రులను ఈ సమయములో ప్రవర్తించిన ఈ రెండురాజ్యములకు మరల సదుపాయములు వ్యాపించుటలు పరస్పర సద్భావములను పుట్టించు కార్యములు గర్హనీయములు. ఆర్థికపరిస్థితులను అమలునందుంచి వారు కోరువారు ప్రత్యేకపట్టీ గెలవనియు, విపత్సంధిలోనుండి పూర్వచరిత్రను మొక్క సుగుపాయమును వీరు గ్రహింపలేదనియు చెప్పవలసియున్నది.

కీ. శే. రామదాస్‌పంతులు

1 వ పేజీ తరువాయి

లుగారివంటి కార్యోత్సాహులకు దేశహితైషే పరమావధిగా గలవారికి మాండలీకతకు సంకుచితమై ఉక్కిరి బిక్కిరి అయింది. వారు బందరునుంచి మకాం ఎగ్మోరు-మద్రాసుకు మకాం మార్చుకున్నారు.

విద్యావంతులలో చాలామందికి సహకారోద్యమం అంటే తలకాయ కటకటలాడుచుంది. దర్పంకంటె ఓపిక, ఈ రంగంలో చాలా అవసరం. వస్తూత్పత్తి విధానం, విక్రయపద్ధతులు, పరపతి వసతులు క్షుణ్ణంగా గ్రహించాలి. ఆర్థికశాస్త్రంలో అంతకొట్టిన పిండికావాలి. కౌశల్యం కరతలామలకంకావాలి. సహనం సవాలుకుఉండాలి. యించేత విద్యావేత్తలు దీరికి దూర దూరంగావుంటారు.

భూస్వాములు, రైతుఅభిమానులు, గొప్ప న్యాయవాదులు అయిన రామదాసు పంతులుగారు తమదృష్టిని యీ సహకారోద్యమంనైపుకు మరల్చినారు. ఆ నాటినుంచీ కడతేరేవరకూ ఆ క్షేత్రంలో ప్రామాణికుడైన అధికారిగా జీవించినారు. ఆంధ్రదేశానికే కాదు, మన రాజధానికంతకూ అమోఘమైన సేవచేశారు. ధారాళంగా వ్రాయను, మాట్లాడను సమర్థులయిన రామదాసు పంతులుగారు సహకారోద్యమ వ్యాప్తికై తమ లేనినిన్నీ శక్తిత్వాన్నీ, వినియోగించారు. సహకారోద్యమానికి యింత ప్రాణం పోశారు. జీవనెత్తారు. బలం పట్టచారు. జయప్రదంగా రథం నడిపారు వీరు

స్త్రీలు పురుషులను ఎట్లు వశ పర్చుకొందురు

పురుషులు తమతోటివారి ఆదరణ ఎట్లు బడయగలరు

మీ కాలేయమునుంచి ప్రేగులలోనికి అనుదినము రెండుపింట్లు పైత్యరసము స్రవించునిచో, మీరు తినిన ఆహారము మీ ప్రేగులలో కుళ్లిపోవును. ఇది మీ శరీరమునంతను చెరచును. మీ నాలుక, చర్మము పచ్చ పడును, మొటిమలు లేచును, కాంతివిహీనమైన కళ్లు, శ్వాస వాసనవేయును, రుచి తప్పును, అపానవాయువు ఉద్భవించును, తలతిరుగుడు, తలనొప్పి మొదలగునవి ప్రాప్తించును. మీరు చూచుట కసహ్యమగును, దుర్వాసన వేయుచు. దీర్ఘాలోచనాతత్వులగుదురు. ప్రతివారు మీ వద్దనుంచి వెళ్లిపోదలంతురు.

విరేచనకారులు వదిచేయవు. యేలన అవి ప్రేగులకొసలను మాత్రము కదల్చును. అది మీలో కుళ్లిన కల్మషమును పోగొట్టదు.

పైత్యరసముయొక్క ప్రవాహమే యీ కుళ్లిన కల్మషమును పోగొట్టును. ఈ పైత్యరసమును ఎక్కువగా స్రవింపజేయు హానిరహితమైన మూలికల ఔషధమే కార్టర్సు లిటిల్ లివర్ పిల్సు. కార్టర్సులో రసభస్మము లేదు. హానిరహితమయిన మూలికలసారమే గలదు. మీరు మీ అందమును తిరిగి సంపాదించుకొనవలెనన్న కార్టర్సు లిటిల్ లివర్ పిల్సును, నేటినుంచి ఆ విధానము ననుసరించి వేసించుడు. CARTER 40 M

హిమాలయన్ టూత్ పౌడర్



టూత్ పేస్టువలె బ్రష్‌తో వాడవచ్చును. దీనిలో సీమసున్నం పొడి లేదు. దంతవైద్యులు ఆమోదించినది. దంతవ్యాధి, చిగుళ్లనుండి రక్తం కారుట, నోటిదుర్వాసన వగైరాలు పోగొట్టును. ప్యాకెట్లలోను, సీసాలలోను దొరకును.

పౌల్ డిస్ట్రిబ్యూటర్లు:
యూనివర్సల్ యెజన్సీస్,
4, బందరు వీధి, మద్రాసు.
ఆంధ్రజిల్లా లన్నిటిలోను ఏజంట్లు కావలెను.

మీ బిడ్డల రక్షణకు

బిడ్డల ఆహారమగు గ్లాక్సోలో రికెట్సు వ్యాధినుంచి కాపాడు విటమిన్ 'డి' కలదు. పాలిపోకుండా కాపాడు లోహములుకూడ కలదు. యీ వెంటి గుణాలవల్లనే అదంత ప్రశస్తమైనదిగా పరిగణింపబడింది.

ఏ శీతోష్ణంలో నైనా యెప్పుడు క్రొత్తగాను భద్రంగాను ఉంటుంది

మామూలు పాలు తోగటం వల్ల వచ్చిన అజీర్తి, విరేచనాలు, రక్తవిరేచనాలు, టైఫాయిడ్‌నుండి రక్షించును.

మంచి సాఫు లన్నింటిలో దొరుకుతుంది.

GG

ఐ.సి.ఎస్. ఉద్యోగికేసు

17

రాజమహేంద్రవరము, మార్చి 14:

శ్రీ టి. యస్. స్వామినాథన్ బి. సి. యస్. కె. అచ్యుతరామయ్యగార్ల మీద తేబడిన కేసులో నేడు ప్రాసిక్యూషన్ పక్షమున స్పెషల్ మేజస్ట్రేటు రావుబహద్దరు టి. యస్. రాజయ్యగారు ఏడుగురు సాక్షులను విచారించిరి.

తాలుకా జనాన్ షేకు దావూదుగారు 64 వ ప్రాసిక్యూషన్ సాక్షి. 1940 నవంబరు 23 వ తేదిని రాజమండ్రి సబుమేజస్ట్రేటు కోర్టునుండి కేసులకు సంబంధించిన ఐదు అయిటములను రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుకోర్టుకు తీసికొని వెళ్లగా రెండవముద్దాయి ఆ ఆస్తులను పుచ్చుకొని ముట్టినట్టు రసీదు వ్రాసియిచ్చెను.

రెండవ ముద్దాయి క్రాసుపరీక్షచేయగా సుమారు 7, 8 రు జవానులను సబు కలక్టరు ఆఫీసునుండి రంపచోడవరం శ్రీ స్వామినాథన్‌గారు బదిలీచేసినరని సాక్షి చెప్పెను.

మోటారుడ్రయివరు శ్రీ ఏ. వెంకట్రావుగారు 65 వ ప్రాసిక్యూషన్ సాక్షి. తాము 1941 లో నెలకు 25 రూపాయలు జీతము మీద 10 లేక 15 రోజులు శ్రీ స్వామినాథన్‌గారివద్ద కారు డ్రయివరుగా పని చేసితిమనియు, తరువాత మానిపించిరనియు, జీతము యివ్వలేదనియు, కొంత కాలము జరిగిన తరువాత రెండవముద్దాయి అచ్యుతరామయ్యగారు అయిదురూపాయలు లిచ్చిరనియు సాక్షి చెప్పెను.

శ్రీ స్వామినాథన్‌గారి వకీలు క్రాసుపరీక్షచేయగా తాము రాజమండ్రిఎడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటుగారి దగ్గర యిచ్చిన స్టేటుమెంటులో తాము పనిచేసిన రాజమండ్రి సబుకలక్టరుగారి పేరు తెలియదని చెప్పినట్లు జ్ఞాపకములేదని సాక్షి చెప్పెను. అంతట శ్రీ స్వామినాథన్‌గారి న్యాయవాది సాక్షి యిచ్చిన స్టేటుమెంటులోని వాక్యములను చదివి వినిపించెను. స్టేటుమెంటులోని వాక్యములను చదివిన తరువాతకూడ జ్ఞాపకములేదని సాక్షి చెప్పెను.

రెండవ ముద్దాయి క్రాసుపరీక్ష చేయగా తాము స్వామినాథన్‌గారిని డబ్బు అడిగినట్లు జ్ఞాపకము లేదనియు, స్వామినాథన్‌గారి దగ్గర 7 లేక 8 నుండు డ్రయివరులు పని చేసిరనియు సాక్షి చెప్పెను.

నూతలపాడు హస్తవ్యులను శ్రీ మద్దుపల్లి వెంకటేశ్వర్లుగారిని 63 వ ప్రాసిక్యూషన్ సాక్షిగా పరీక్షచేసిరి. రెండుమూడు సంవత్సరములక్రిందట గోదావరి స్టేషనులో పండుకొని యుండగా తమ అక్కగారి మెడలోని మంగళసూత్రములను దొంగలు తెంపుకొనిపోయిరనియు, ముద్దాయికి శిక్షపడిన తరువాత ఆస్తిని రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుగారి కోర్టుకు పంపిరనియు, యింతవరకు ఆసామ్మ తమకుగాని, తమ అక్కగారికి కాని ముట్టలేదనియు సాక్షి చెప్పెను.

తరువాత జట్కా తోలేవారిని నల్లురను 67, 68, 69, 70, ప్రాసిక్యూషన్ సాక్షులుగా విచారించిరి. తమ జట్కాలను కొన్ని దినములు రెండవముద్దాయి అచ్యుతరామయ్యగారును, శ్రీ జోస్యుల యజ్ఞనారాయణగారును, శ్రీ సగలింగాచారిగారు బాడిగకు తీసికొనిరనియు చెన్నపట్టణము నుంచి వచ్చినబోర్డు మెంబరుగారి విచారణ సందర్భమున సాక్షులను ధనిశేశ్వరము బంగళాకు తీసికొనివెళ్ళితిమనియు, బల్లఖర్చులకు, సాక్షులకు, జట్కావాళ్లకు భోజనములు, ఫలహారములు రెండవ ముద్దాయి అచ్యుత రామయ్యగారు పెట్టించిరనియు సాక్షులు చెప్పిరి.

70 వ ప్రాసిక్యూషన్ సాక్షి శ్రీ వాసా దుర్గయ్యగారిని స్వామినాథన్‌గారి న్యాయవాది క్రాసుపరీక్ష చేయగా ధనిశేశ్వరములో ఒకటవ ముద్దాయి, స్వామినాథన్‌గారు ట్రావిలర్సు బంగాళాలో మకాము చేసి కేసులను విచారించుచుండెడివారనియు, శ్రీ అచ్యుత రామయ్యగారిని, సాక్షులను శ్రీ స్వామినాథన్‌గారి వద్దకు తన జట్కాలలో తీసికొని వెళ్లుచుండెడివానినియు సాక్షి చెప్పెను. ఎడిషనలు ఫస్టుక్లాసు మేజస్ట్రేటుగారి దగ్గర యిచ్చిన స్టేటుమెంటులో ఒకటవ ముద్దాయి కలక్టరు స్వామినాథన్‌గారివద్దకు శ్రీ అచ్యుతరామయ్యగారిని, సాక్షులను తీసికొని వెళ్లుచుండెడివని చెప్పితిరిగాదా యని యడుగ జ్ఞాపకము లేదనెను. తరువాత సాక్షి ఎడిషనల్ మేజస్ట్రేటుగారి ఎదుట యిచ్చిన స్టేటుమెంటులోని భాగములను శ్రీ స్వామినాథన్‌గారి వకీలు చదివి వినిపించెను.

రీ ఎక్జామినేషనులో బళవ ముద్దాయి కలక్టరు గారనియు, చెన్నపట్టణములో వచ్చి విచారణ జరిపినవారు దొరగారనియు సాక్షి చెప్పెను.

ఇంతటితో నేటికి విచారణ ముగిసెను.

స్వ. వి.

—

శ్రీరాయలసీమ గ్రామోద్యోగుల మహాసభ సమావేశము ఏప్రిల్ 7,8,9 తేదీలలో కడపలో జరుగును. ఈ సభతోపాటు చెన్నరాజధానిలోగలఆంధ్ర-రాయలసీమ, మలబార, కేరళ (మలబార్) రాష్ట్రముల గ్రామోద్యోగుల సంఘముల ఫెడరల్ బోర్డు స్థాపనయు జరుగును. అని కరణం వెంకటశేషగిరిరావుగారు వ్రాయుచున్నారు.

రైతుసభ-కమ్యూనిస్టులు

కల్లూరి సుబ్బారావుగారి ప్రకటన

2½

గుంటూరు, మార్చి 13:

"నేను దేశభక్తకొండా వెంకటప్పయ్య పంతులు, చంద్రమౌళి, కాశేశ్వరరావుగారి ప్రకటనలతో పూర్తిగా యేకీభవించుచున్నాను. కిసానుసభ, కమ్యూనిస్టుపార్టీతో యే సంబంధము లేకుండ ఉంటేనే, జాతీయవాదులు కిసానుసభకు సరియైన దోహద మిచ్చెదరు. కిసానుసభ అధ్యక్షులు కిసానుసభ ఆశయములను ఆంధ్రపత్రిక ప్రత్యేకవిలేఖరితో తెలియజేసినను యే విధమైనచర్య యీకమ్యూనిస్టులమీద తీసుకొనెదరో చూడవలసియున్నది." అని కల్లూరు సుబ్బారావుగారు మా విలేఖరి కిచ్చిన ప్రకటనలో తెలియజేసిరి.

అ. భా. కిసాన్‌సభకు ప్రతినిధులను బోట్లలో ప్రయాణించకుండ ఆపుచేయుట

2½

ఏలూరు, మార్చి 13:

బెజవాడలో జరుగనున్న అఖిలభారత కిసాన్ మహాసభకు పోదలంచి, సుమారు 700 మంది ప్రతినిధులు, ప్రేక్షకులు, 4 బోట్లు కుదుర్చుకొని, గత రాత్రి 7 గంటలకు ప్రయాణమై పోనుండగా, స్థానిక పోలీసు అధికారులు, జిల్లా మేజస్ట్రేటుగారి నోటీసుల జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం, బోట్లమీద కిసాన్‌సభ ప్రతినిధులను తీసికొనిపోరాదని, బోటుయజమానుల కుత్తరువు లిచ్చిరి. దానిపై బోట్ల యజమానులు, ప్రతినిధులను దిగిపోవలసిన దనిరి. వెంటనే ప్రతినిధులలో సుమారు 200 మంది కాలినడకను బయలుదేరి వెళ్లిరి. మిగిలినవారు నేడు రెండెడ్లబండ్లమీద వెళ్లిరి.

—

చిత్తూరు బట్టలవర్తకసంఘసభ్యుల 3½ వ మా వేశము

మార్చి 13:—ధర్మవరం వాస్తవ్యులు, శ్రీ ఎమ్. ఎస్. నారాయణశెట్టిగారి అధ్యక్షతక్రింద మొన్నటి సాయంకాలము చిత్తూరు బట్టల వర్తకుల సంఘము జనరల్ బాడీ మీటింగ్ జరిపి టెక్స్టయిలు కంట్రోలువారు అడిగిన మేరకు అన్ని విధములైన బట్టలకున్ను సరియైన లెక్కలను 1944 ఏప్రిలు నెలనుంచి తయారుచేసి పంపుటకు ఏకముగా నున్నామనియు, నంతటికాలవ్యవధిని చ్చుటకు గవర్నమెంటువారిని కోరుటన్ను తీర్మానించిరి.

అప్పుడు, చిత్తూరు టెక్స్టయిలు ఆఫీసరుగారు హాజరై తీర్మానమును ప్రభుత్వమువారికి పంపెదరని చెప్పి లెక్కలను తయారుచేయు విధమును గూర్చి వివరించిరి. సంఘస్థాపకులు, శ్రీ రఘుపతి శెట్టిగారు డిపార్టుమెంటువారి కన్నివిధముల తాము తోడ్పడుటకు సిద్ధముగానున్నామని తెల్పిరి. శ్రీ చెన్నకేశవులుశెట్టి, శ్రీ రాజాశెట్టిగార్లున్ను మాట్లాడిరి.

స్వ. వి.

—

ఆంధ్రరాష్ట్ర హిందీప్రచార సంఘము, బెజవాడ-విజ్ఞప్తి

దక్షిణభారత హిందీ ప్రచార సభ, మద్రాసు, నకు సంబద్ధసంస్థగా ఈ సంఘము 1936 సం॥లో బెజవాడయందు స్థాపింపబడి ఆంధ్రదేశములోని వివిధ జిల్లాలయందు, హిందీ ప్రచారకులను నియమించియు, పరీక్షాకేంద్రములను స్థాపించియు, హిందీ ప్రచారము గావించుచున్నది ఈ సంఘము తరపున వివిధజిల్లాలలో ప్రస్తుతము 21 మంది ప్రచారకులు మాత్రమే పనిచేయుచున్నారు. స్వతంత్రముగా హిందీ ప్రచారము గావించుచున్న ప్రమాణిత ప్రచారకులకు కూడ సంఘము కొంత సహాయము చేయుచున్నది. ప్రస్తుతము సంఘమునకు సంవత్సరాదాయము సుమారు పదిహేనువేలు మాత్రమే మీ అనుచే ప్రచారకులకు విరివిగా సహాయము చేయజాలనందులకు విచారించుచున్నాము.

శ్రీ నాగేశ్వరరాయ హిందీ భవనము:— జీర్ణోద్ధారక, విశ్వదాత, కళాప్రపూర్ణ శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు స్మారకనిధి 25 వేల రూపాయలు వసూలు చేయు సంఘము తీర్మానించి యున్నది ఇంతవరకు యీ నిధికి సుమారు 5 వేల రూపాయలు మాత్రమే వసూలయినవి. నిధినుండి సుమారు 4 వేల రూపాయలకు, బెజవాడలో 1943 సం॥న ఒక భవనమును కొని, దానికి శ్రీ నాగేశ్వరరాయ హిందీ భవనమని పేరిడి అందు సంఘకార్యాలయమును, హిందీ గ్రంథాలయమును ఏర్పరచితిమని తెలుపుట కంతయు సంతసించుచున్నాము. మిగిలిన ఇరువది వేలును వసూలుచేసి భవనమును పూర్తిపరచవలసియున్నది.

వార్షిక చందా కనీసము 10 రూపాయలిచ్చువారు దక్షిణ భారత హిందీ ప్రచార సభకును, ఈ సంఘమునకును సభ్యులగుదురు. వార్షిక చందా 5 రూపాయలిచ్చువారు ఈ సంఘమునకుమాత్రము సభ్యులగుదురు.

ఉదారులగు భావాభిమానులెల్లరు సభ్యులగ జేరియు, శ్రీ నాగేశ్వరరాయ హిందీ ప్రచారనిధికి భూరివిరాళము లొసగియు, సంఘముచేయు హిందీప్రచారకార్యమునకు తోడ్పడవలె ప్రార్థిస్తులు.

ఆంధ్రరాష్ట్ర హిందీప్రచారసంఘం,
కార్యదర్శి.

రసాయన శాఖను గుంటూరుకు మార్చాలి

శ్రీ కోడూరి లక్ష్మీపతి ప్రకటన

4

గుంటూరు, మార్చి 13:

గుంటూరుజిల్లా ఆంధ్రమహాసభ అధ్యక్షులు శ్రీ కోడూరి లక్ష్మీపతిరావుగారు ఆంధ్ర విశ్వవిద్యాలయ రసాయన శాఖలను తిరిగి గుంటూరుకు రప్పించు సందర్భమున యీక్రింది ప్రకటన చేయుచున్నారు.

ప్రశ్రేమ డైరెక్టరు ఖలీల్‌గారు వెనేటు సమావేశానికి వచ్చి కావించిన అసూయాపన్యాసాన్నించి మునిగిపోతున్న నావను ఉద్ధరించినందుకు ఆంధ్రులందరూ కృతజ్ఞులుగా ఉండాలి. డా. యం. వి. కృష్ణరావుగారు కూడా అద్భుతమైన ఉపన్యాసం చేశారు. ప్రస్తుత వైస్‌ఛాన్సలరు ప్రొఫెసరు శేషాద్రి, డా॥ భగవంతంగార్లు ఆంధ్రవిద్యార్థులపట్ల అపచారం చేశారు. శ్రీ జాలయ్య, ఖలీల్ గార్లు ఏమి వాగ్దానంచేసినా అవి జరిగేవి కావని విశ్వవిద్యాలయాధికారులు పుకారులు పుట్టిస్తున్నారు. ఇది చాలా శోచనీయమైన విషయం. సిండికేటు సభ్యులు ఆర్థికోపసంఘ సభ్యులు యిలాంటి సదవకాశాన్ని చక్కగా వినియోగించుకొని రసాయన శాఖలు తిరిగి గుంటూరుకు వచ్చేందుకు గట్టిగా ప్రయత్నించాలని నేను కోరుచున్నాను.

ఒ. వి.

చింతపిక్కల ఉపయోగం

మదరాసుప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు: —

బట్టలు నేయునపుడు గంజి ఉపయోగిస్తారు. సాధారణంగా యిది బియ్యం, గోధుమలు, సగ్గు మున్నగు ఆహారపదార్థముల నుండి వస్తుంది. ఇపుడది తగ్గిపోయినందున నేతపనికి కావలసిన స్టార్చి (పిండి) కొరకడంలేదు.

చింతపిక్కలనుండి యిటువంటి పిండి తయారుచేయవచ్చునని పరిశీలించగా తెలిసెను. ఈ రాష్ట్రంలో 1 లక్షటన్నుల చింతపిక్కలు ఏటా తయారగును. అందుండి 50,000 టన్నుల పిండి తయారుకాగలదు. నేత పరిశ్రమకు కావలిసింది 5000 టన్నులు మాత్రమే. చింతపిక్కలను చిన్న బానలలోనో లేక, కుండవట్టీలలోనో యిసుకతో కలిపి, సన్నని మంటపై కొద్దిగా వేచి తీసి, దంపి, చెరిగినచో పైపొట్టు తొలగిపోవును. మిగిలినది కొంచెం తెలుపు గోధుమ వర్ణంగానుండును. దానిని 8 లేక 10 గంటలు నీటిలో నానవేసి, తరువాత కడిగి, నుండకొట్టాలి. ఆ పిండను స్టార్చివలెనుపయోగించి వచ్చును.

తెలుగు పరిషత్

చెన్నపురి ఆంధ్రమహాసభయందు 11 తేదీ సాయంకాలం వి. గోవిందరాజాచారిగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో 'తెలుగు పరిషత్తు" ఒకటి స్థాపించాలని తీర్మానించబడెను. తెలుగుసాహిత్యం, కళ విజ్ఞానాభివృద్ధికి యీ పరిషత్ తోడ్పడును. కనుక చర్యలు తీసుకొని, ప్రథమ పరిషత్తు భవ సంవత్సరాదినాడు జరుపుటకు యీదిగువ సభ్యులు ఉపసంఘంగా నియమింపబడిరి.

వి. గోవిందరాజాచారి, కె. రామకృష్ణయ్య, డి. రామలింగరెడ్డి, కె. ఆదిశేషునాయుడు, బి. ఎస్. మూర్తి, ఎం. రామానుజరావునాయుడు, ఎ. పరబ్రహ్మశాస్త్రి అని వి. యస్. మూర్తిగారు వ్రాస్తున్నారు.

విడుదలైన డిటినస్యూలు

మద్రాసు, మార్చి 15:—

మదరాసు ప్రభుత్వంవారు నిర్బంధించిన డిటినస్యూల అందరికీ వారి పేరాలను సూచించుచు అందజేసిన థాంక్సీటులకు వచ్చిన జవాబులను విచారించి, సలహాచేయ ప్రభుత్వంవారు సర్ డాల్సి రీలీగారిని నియమించియుండిరి. వారి సలహా ననుసరించి 45 మందిని ప్రభుత్వంవారు ఫిబ్రవరి 15 తరువాత ఎట్టి షరతులులేక విడుదలచేసిరి. మరికొందరిగూర్చి యింకను విచారించుచున్నారని తెలియుచున్నది. విడుదలయినవారిలో పేరు కలరు.

ఎన్. ఎం. పొన్నుస్వామిశెట్టి, పి. ఇ. రాఘవులుశెట్టి, పి. స్వామినారాయణానంద, కల్లూరి సుబ్బారావు, టి. ఎస్. అవనాశిలింగంశెట్టి ఎం. వి. నీతు రావు, ఎం. హనుమంతరావు, వేమూరు లక్ష్మయ్య, టి. ఎల్లమందరెడ్డి, టి. రామిరెడ్డి, జి. రామశాస్త్రిల్లు, కె. రామమూర్తి, ఉప్పులూరి పట్టాభిరామయ్య, ఎ బాలరాంరెడ్డి, చింతమనేని భాస్కయ్య, మోటుపల్లి బాబురావు, మోటూరి కోటయ్య, ప్రతాప రామసుబ్బయ్య, కంధం పాటి శ్రీరాములు, ఎన్. వంకటాచలపతి, బోడిపాటి సుబ్బారావు, షేకు రహింతుల్లా, కోలా సుబ్బారెడ్డి.

భారత వైద్యసంఘసభ

1944 సం॥ ఏప్రిలులో జరుగనున్న భారత వైద్యసంఘ సభకు అధ్యక్షులు వహింప డా॥ బిధాన్ చంద్రరాయ్‌గారు అంగీకరించిరి.

అ. ప్రె.

వేలము నోటీసు

బంగోలు మునిసిపాలిటీ

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 1944-45 సం॥ తాలూకు బండ్లకొడ్డి, మార్కెట్లు వగైరా వేలములు మునిసిపల్ ఆఫీసులో 22-3-44 తేదిన 1 గం॥ నుండి జరుగును. కనుక పాటదారులు హాజరై పాటలు పెట్టుకొనవచ్చును. వేలం షరతులు మొదలగునవి ఆఫీసులో తెలిసికొననగును.

(సం.) టి. గోపాలకృష్ణరావు,
కమీషనరు.

నోటీసు

మద్రాసు కార్పొరేషన్
హెల్తు డిపార్టుమెంటు.

జంతువధ శాలనుండి 1 4-1944

మొదలు ఒక సంవత్సరంవరకు, అద్దెలు ఫీజులు వసూలుచేసుకొనే హక్కు రిపన్ బిల్డింగ్సులో హెల్తు ఆఫీసరుగారి ఆఫీసు నందు 23-3-1944 తేదీ మ॥ 3 గంటలకు బహిరంగ వేలమున అమ్మబడును.

అమ్మకపు ఆఫీసరువద్ద పాటపెట్ట దలచువారు అమ్మకానికిముందు రు 500/-లు డిపాజిటు చెల్లించవలెను. అమ్మకపు షరతులు, వగైరా మద్రాసు కార్పొరేషన్, హెల్తు ఆఫీసరుగారినుండి తెలిసికోవచ్చును.

రిపన్ బిల్డింగ్సు
15-3-1944

ఓ. పుల్లారెడ్డి,
కమీషనరు.

టెండరు

ఎగ. అండ్ ఎస్. ఎం. రైల్వే.

యిసుక, రేగడమట్టి, గులకరాళ్లు

కాల్చి ఆర్చని సున్నము, మొదలైన వాటిని పెరంబూరులో మెకానికల్ వర్కుషాపులకు సప్లయి చేయుటకు సీలుచేసిన టెండర్లు చీఫ్ యింజనీరుగారిచే తీసికోబడును.

టెండర్లు నిర్ణీత ఫారములో సంపవలెను సదరు ఫారములు ఒక్కొక్కటి రు 10/-లవంతున మద్రాసు, పార్కుటౌన్, చీఫ్ యింజనీరుగారి ఆఫీసులో దొరకును. ఈ సొమ్ము వాపసు చేయబడదు. చీఫ్ యింజనీరుగారి ఆఫీసుకు 25-4-44 మ॥ 12 గం॥ల లోపుగా చేరునట్లు టెండర్లు పంపుకోవలెను. నిర్ణీత ఫారములోలేని టెండరు విచారింపబడదు.

తక్కువ టెండరుగాని మరియే యితర టెండరునుగాని అంగీకరింప వలసిన బాధ్యత చీఫ్ యింజనీరుగారికి లేదు.

Times have changed !

TIME-KEEPERS in Shakespeare's Day & present day

రోజులు మారినవి
షేక్సుపియర్ నాటియోక్కయూ
నేటియోక్కయూ గడియారాలు

ఎక్స్ట్రా "ఎఫ్"
18 క్యా॥ సాలిడ్‌గోల్డు, హెవీకేసు .... రు. 280
రెగ్యులర్ అరబిక్ లేక న్యూస్టయిల్‌డయల్ అదే ఖరీదు



ఎక్స్ట్రా "హెచ్"
18 క్యా॥ సాలిడ్‌గోల్డు, హెవీకేసు .... రు. 345

వెస్టెండ్ వాచ్ కంపెనీ,
బొంబాయి — కలకత్తా.

West End Watch Co
Bombay — Calcutta

షేక్సుపియర్ మహాకవి గడియారాల మొదటిదశను చూచాడు. అప్పుడు స్ప్రింగులు లేవు. గడియారంభాగాలకు విన్నులు, రివెట్లు వేసేవారు. గీర్ కటింగు చేతితో బహుమోటుగా చేసేవాళ్లు. బ్యాలెన్సు స్ప్రింగుకు పంది వెంట్రుకలువాడేవాళ్లు. నేడో, గడియారాలు గత నాలుగువందలయేండ్ల పరిణామం, పరిశోధన, విజ్ఞానముల అనుభవముతో తయారైనవి. ప్రాచీన, ఆధునాతన పరిశోధనాలు అన్నీ, వెస్టెండ్ గడియారాల్లో మిళితమై వున్నవి. కావలసినవాళ్లకు తేటలాగుఉచితరు.

రవాణాల ప్రతిబంధకంవల్ల ప్రకటించిన రకాలన్ని సప్లయి చేయలేకపోవచ్చు. ఐనా, సాధ్యమైనంతవరకు, స్టాకులో వున్నవాటిని ఆర్డర్ల ప్రకారం పంపుతుంటాం.

వ్యాపారస్థులకు మంచి తరుణము

రసాయనములు	ఎసెన్షియల్ ఆయిల్సు	ఔషధాలు
రంగులు	ఎధువులు	వగైరా,
సుగంధ ద్రవ్యములు	గంధకము	వగైరా.

కొనదలచినట్టిగాని, అమ్మదలచినట్టిగాని స్టాకిస్టులు, డీలర్లు మాతో సంప్రదింప గోరెదము.

R. S. KOTHARY & CO., 7, Karbala Mohammad St., Calcutta.
Telegraphic address "Overmatch" Phone - B. B. 5 6 2:



ఈ యుద్ధం జపాను—ప్రపంచంలోకల్లా దగుల్బాజీ జాతి అనివైటపెట్టింది. జపానుచేసిన వాగ్దానాలు చిల్లిగవ్వ విలువకూడా చేయవు. దాని తాలూకు రాజకీయ చేత్తలు వాషింగ్‌టన్‌లో సంభాషణలు సాగిస్తూవుంటూ వుండగానే దాని నౌకా బలము, విమానబలము పెరల్ హార్బరులోని అమెరికనులమీద దొంగ దెబ్బ కొట్టినవి.

వ్యాపారవిషయములలోనూ, జపాను వ్యాపారసంస్థలు తంత్రానికీ, అసత్య ప్రవర్తనకీ పేరు బడ్డాయి. విలువమైన ట్రేడ్‌మార్కు (వ్యాపారగుర్తులు) లను దొంగిలించి ఉపయోగిస్తారు; ప్రసిద్ధ వస్తువులను పోలిన—యెందుకూ కొరగానినకీలీవస్తువులను తయారుచేస్తారు.

ఖద్దరు గుడ్డవంటివాన్ని తయారుచేయడం ఒక నిదర్శనం. జపానులో వాళ్ల యంత్రాలమీద ఖద్దరువంటి గుడ్డనే తయారుచేసి, దానిని ఇండియా మార్కెట్టులో "శుద్ధ ఖద్దరు"గా చెలామణీ చేయడం; ఐతే అసలు దానినుండి కత్తి దానిని గుర్తుపట్టడానికి ఇండియా కొనుబడిదార్లకు అట్టేకాలము పట్టలేదు. యుద్ధంలోకూడా—జపాను వ్యర్థమైన శుష్క వాగ్దానాలను యేవిధంగా చేస్తుందో ఇండియా అప్పుడే గ్రహించింది.

జపానువాళ్లు అన్నింటిలోనూ యెప్పుడూ వొకే తరహాలో వుంటారు. ప్రపంచ సభ్యజాతులలో వారికి స్థానంలేదు. అందువల్ల వాళ్లు అవశ్యం వోడింపబడవలసిందే. కారణం లేకుండా మీద ధూర్తప్రయోగించడ మనేది మరి జరుగకుండా చేయవలెనంటే—బేషరతుగా వాళ్లు లొంగిపోయేలా చేయడం కన్న మరొక సాధనంలేదు.

AAA. 575 IG.

ఏమి చేయుటానికి తోచడం లేదు.....!



కళ్ళసిరా
ఎలాంటి సమస్యను పరిష్కరించి చింది.
అన్ని షాపులలో దొరకును.

గోసరిస్ లిమిటెడ్
ఎర్నాకులం (కొచ్చిన్ స్టేట్)
మేనేజింగ్ డైరెక్టరు, శ్రీ కేరళవర్మ, ఎం.ఏ., ఆర్.ఎ., కొచ్చిన్ యువరాజు.

ఇనపగుళ్ళాలు, తీగ మేకులు, ఏ.సి., సింహంమార్కు మెరుపుకాగితములు,	యెమెరాపేపరు, గుడ్డ, డెకొయిరిగాలు, వాసన కొబ్బరినూనెలు, టాయిలెట్ పౌడర్లు,	సబ్బులు, క్షౌరపుకత్తులు, దువ్వెనలు దొరకును.

వివరములకు:— వాడ్రేవు పట్టాభిసీతారామయ్య,
ఆంధ్రజిల్లాలన్నిటికీ, నైజాంయొక్క మిలియనుంచు, బిజినెస్ ఆర్గనైజరు.
గోసరిస్ లిమిటెడ్, గాంధినగర్, బెజవాడ.

నూనె పిల్టరు! నూనె పిల్టరు!! నూనె పిల్టరు!!!



ఏనూనె అయినా 12 గంటలలో 250 డబ్బాలు శుద్ధి చేయవచ్చును. దానికి కావలసిన పంపు, కార్కు, ఫిల్టరుగుడ్డ మొదలైన సామానులన్ని సప్లయిచేయబడును. పనిచేయించటానికి 2 హెచ్. పి. చాలును. వివరాలకు వ్రాసి తెలిసికొనుడు.

GURU NANAK KOHLU FACTORY,
QUEENS ROAD, AMRITSAR. 1 a (2-91)

ఇండియన్ ఎయిర్ ఫోర్సుకు రెక్రూట్ మెంటు

వైమానికదళంలో దిగువ తెలిపిన పనులయందు క్రొయినింగుకు అభ్యర్థులను సందర్శించి సెలక్టుచేసుకొనుటకు అసిస్టెంటు టెక్నికల్ రెక్రూటింగు ఆఫీసరు గారు (ఎయిర్ ఫోర్సు) మద్రాసు, మార్చిలో దిగువ పట్టణములకు ఆయా తేదీలను పర్యటనంచేయుదురు.

వైర్లెస్ ఆపరేటర్లు	ప్లయింగ్ మెకానిక్కులు
యిన్స్ట్రుమెంట్ రిపేరర్లు	షీట్ మెటల్ వర్కర్లు
ఆర్మరర్లు	సమస్తాలు
యెలక్ట్రీషియనులు	ఫోటోగ్రాఫర్లు వగైరా

పట్టణాలు	సందర్శించు స్థలములు	తేదీలు
రాయచోటి	ట్రావెలర్సు బంగళా	మార్చి 21, 22 (ఉదయం)
కడప	,,	,, 23, 24, 25
ప్రొద్దుటూరు	,,	,, 2, 27, 28 (ఉదయం)
చిత్తూరు	,,	,, 29, 30 ,,

దరఖాస్తువారులు తమ విద్యాతదితరములగు సర్టిఫికేటులతో హాజరుకావలెను.
18 మొదలు 38 సంవత్సరాల రోపు వయసుగల పురుషులు అర్హులగుదురు

పప్పు మిఠాయిలు (NUT TOFFEES)

బొంబాయిలో చేనరుచేయుచుంది మా పప్పు మిఠాయిలు కొని ఆనందిస్తారు. ఇవి వూరి పండ్ల పప్పులతో తయారుచేయబడినవి
ఈ టాఫీలు రుచిగా వుండుటవి వివరించి చెప్పనక్కరలేదు. వీటిపల్ల మీవ్యాపారానికి గ్రాత్ర కాతాదాలు వస్తాయి.
ఇవి త్రోపారంలోకి వచ్చినతరువాత అమ్మకం నానాటికి హెచ్చిపోయాంది. వీటిని స్టాకులో వుంచుకున్నారంటే, మీ గ్రాత్రపరిధిపల్ల మీ వ్యాపారం లాభకర వృద్ధిపొందుతుంది
తేనెపప్పు మిఠాయిలు బాదంపప్పు మిఠాయిలు చిన్న ఆల్మండు మిఠాయిలు అర్రోటు మిఠాయిలు
సోల్ యేజంట్లు:—SIQUEIRA & SON, 121, Fort Street, Bombay.

జాగ్రతగా వుండండి



...కొంతమంది వర్తకులు ఆఫ్‌గన్ స్నో ఖాళీ బుడ్లను పోగుచేసి, వాటిని యేదోనాశి రకంస్నోతో నింపి ఆఫ్‌గన్ స్నో అని అమ్ముతున్నారు. ఈ అక్రమ అభ్యాసమునుండి మిమ్ము కాపాడుటకు సాధారణంగా గాజుబుడ్లను ప్రత్యేక కార్టన్సుతో ప్యాకుచేసి, యిప్పుడు నలుపు, తెలుపులో మా ఇ. ఎస్. పి. సీలు, బొమ్మలో చూపిన మాదిరి అంటించుచున్నాము. ఆఫ్‌గన్ స్నోను కొనేటప్పుడు యీ సీలు, ప్యాకింగు కదల్చకుండా వున్నది లేనిదీ చూచి మరీకొనండి.

Manufactured by:
E. S. PATANWALA, BOMBAY. 12.
SOLE AGENTS:-
PATANWALA LTD.
BOMBAY. 3.

పిల్లలకు ప్రశస్తమైన ఆహారం



అన్నపూర్ణ రాగిమాల్ట్
ఉత్తమమైన ఆహారము మేలైన పానకము...
ఆంధ్రదేశమునందంతట
గుడ్‌లక్ అండ్ కో, కాకినాడ.

Madras Agents: SAIRAM & Co., Triplicane,
The Annapurani Products, Kumbakonam.

అ. భా. పత్రికా సంపాదకుల స్థాయిసంఘ సభ

ముందుగా వార్తలను పరిశీలించు విషయమై విచారణ

న్యూఢిల్లీ, మార్చి 15:

నేటిదినం మధ్యాహ్నం యస్. ఎ బ్రెల్వీ గారి అధ్యక్షతను హిందుస్థాను టైమ్సు కార్యాలయంలో అఖిలభారత పత్రికాసంపాదకులసభ స్థాయిసంఘ సమావేశం ప్రారంభమయ్యెను. ఇండియా ప్రభుత్వపు ప్రెస్ అడ్వైజరు బి. జె. కిర్బ్వనరు గారుకూడ సమావేశానికి వచ్చిరి.

శ్రీమతి సరోజినినాయుడుగారి ప్రకటనలపై విధింపబడిన ఆంక్ష హిందూస్థాను టైమ్సు నేషనల్ కాల్ పత్రికలపై లోగోచేయబడిన ప్రిసెన్సారుషిపు ఉత్తరువులు గూర్చి ఈ సమావేశంలో చర్చజరుగును.

మధ్యాహ్నమునకు పూర్వము రాష్ట్రీయ సమావేశ కర్తలు తమ నివేదికలను సభవారికి సమర్పించిరి.

హిందూస్థాన్ టైమ్సు, నేషనల్ కాలు పత్రికలు వార్తలను ప్రచురించుటకు పూర్వము వానిని ప్రభుత్వపరిశీలనాధికారికి పంపవలెనను ఉత్తరువును, మదరాసు అ భా. పత్రికాసంపాదకుల మహాసభవారు గావించిన తీర్మానములకు ఇండియాప్రభుత్వము నుండి వచ్చిన ప్రత్యుత్తరమును మధ్యాహ్న సమయమున సభవారు విచారించిరి.

అడిమినల్ హోమ్ సెక్రటరీని చూచి ఉత్తరప్రత్యుత్తరముల మూలకముగా మర్మన్నమైన విషయములను స్పష్టముగా తెలిసికొనవలెనని నిర్ణయింపబడెను. ఈ నిర్ణయానుసారము అధ్యక్షులు బ్రెల్వీగారును, జే. ఎన్. పాని, దేవదాసుగాంధి, బి. శివరావు, సర్ ఫ్రాన్సిస్ లో, కే శ్రీనివాసన్, ఏ డి. మణిగారలును సర్ రిచర్డు టాటెన్ హాముగారిని చూచి అన్ని విషయములను వివరముగా చర్చించిరి.

సభ రేపు ఉదయమువరకు వాయిదా పడినది. (ఆ. ప్రె)

పొగాకు కంట్రోలు

న్యూఢిల్లీ, మార్చి 15:

ఇటీవల జరిగిన పొగాకు పారిశ్రామికుల సభలో భారతదేశములో నుత్పత్తియగు అన్ని రకముల పొగాకును కంట్రోలుచేయుటకు మిత్తమై శాసనము గావింపవలెనని ప్రభుత్వమువారి కోరుటకు తీర్మానింపబడెను. విచిత్రమేమనగా, మట్టంకకపు పొగాకును భారతదేశమునుండి యెగుమతి చేయకుండ చూచుటకు యీ చర్య అవసరమని తలంపబడెను. ఎ. జి. గుర్తు' కల 7 మేలురకముల పొగాకు తప్ప యితర రకములను యెగుమతి చేయరాదని గూడ సభవారు సలహా నొసగిరి సభవారు ఏ. జి. గుర్తు కలదీనియా ఫ్లాక్యూడుపొగాకు రకములను గూడ వివరముగా పరిశీలించి వానిని మార్చిరి.

ప్రభుత్వసహాయము

ఉత్పత్తిదార్లచే నిర్వహింపబడుచున్న గ్రేడింగు స్టేషనుకు మాత్రము ద్రవ్యసహాయము, ఇతర సహాయము గావించుటకు ఇండియా ప్రభుత్వ వ్యవసాయవస్తు మార్కెటింగు డిపార్టుమెంటువారు నిర్ణయించిరి ఈ డిపార్టుమెంటువారు నిర్ణయించిన పద్ధతులననుసరించి సెయ్యి వెన్న ముక్కగువానిని రకములుగా విభజించుటవల్ల లాభము కలుగుటచే రాష్ట్రములలోను, సంస్థానములలోను ఉత్పత్తిదార్ల పరపతి సంఘములను స్థాపింపదగిన సమయము వచ్చినదని చెప్పుచున్నారు ఉత్పత్తిదార్లకును, వస్తువుల నుపయోగించువారికిని ఎక్కువ సన్నిహితత్వము కలుగజేయుటకును, ఉత్పత్తిదార్లకు ఎక్కువ లాభము కలుగునట్లు చేయుటకును యిది ఉత్తమ సాధన మని అంగీకరించుచున్నారు. ఇందుకై యిదివరలో ప్రయత్నములు జరిగెను గాని అవి ఫలప్రదము కాలేదు.

ధరలకంట్రోలు సంఘసభ

గ్రిగరీ ధరలకంట్రోలు కమిటీ సభ నేడు ప్రారంభమయ్యెను. ఒక్క గోధుమల ధరలు మాత్రమేగాక కొయధాన్యములు, బార్లీ ధరలను గూడ కంట్రోలుచేయ నుద్దేశించుచున్నట్లు తెలియుచున్నది. (స్వతం)

రు 50 ల బహుమతి
సిద్ధ యంత్రము
లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టితే కాని పనులు దీన్నిధరిస్తే లేపక సాధింపవచ్చు. ఇది మహాప్రభావం కలది. దీని కోసం కలవనియమాలు అవలంబించవలసిన పనిలేదు. దీనివల్ల అందరు వసలగురురు శత్రువులు పలాయన మౌతారు. దుష్టగ్రహాల బాధలు తొలగుతవి. పరీక్షలు, వ్యాపారం, లాటరీ, రేసు, వ్యాజ్యాలు, ఉద్యోగము మొదలైనవాటిల్లో జయం కలుగుతుంది. సంతానం సంపత్తు పొందవచ్చు. ఇది నిజంకాదని రుజువుచేస్తే రు 50/-ల బహుమతి యిస్తాం. ఖరీదు రాగితాయెత్తు రు 2/4, వండెడి రు 3/8, బంగారపుది రు 10/-లు. జాబులు యింగ్లీషులో వ్రాయాలి.
SARWARTH SIDHI ASHRAM,
No. 11, Habibpur P.O. Kangarsarai (Patna)

తిరుపతి దేవస్థానం బిల్లు సవరణ

బి. జి. కపర్దీగారి నిరసనము

అమ్రోతీ, మార్చి 14:

మాజీ మధ్యరాష్ట్ర మంత్రియు, అ. భా. హిందూ మహాసభ కార్యదర్శియు నగు బి జి కపర్దీగారొక ప్రకటన గావించుచు తిరుపతి దేవస్థానం కమిటివారి ద్రవ్యమునుండి అన్నిమతములవారికి సాంఘికళాశాలను యేర్పరుప వీలగుటకుగాను తిరుమల-తిరుపతి దేవస్థాన చట్టమును మద్రాసు ప్రభుత్వమువారు సవరింప దలచుచున్నందుకు తీవ్రముగ అసమ్మతి వెలిబుచ్చుచున్నారు. దేవస్థానమునకు ద్రవ్యము సమర్పించువారు హిందూమతాభివృద్ధిని కాంక్షించి ద్రవ్యము నొసంగెదరుగాని హిందూగ్రహములను, హిందూమతమును నాశము చేయువారికి ఈ ద్రవ్యము వినియోగింపవలెను ఉద్దేశ్యముతో నివ్వరనియు, అట్టివారికి ఈ ద్రవ్యమును వినియోగించు పెంతే మాత్రము సమంజసము కాదనియు చెప్పుచున్నారు చట్టములో విపరీతమగు యిట్టి మార్పుచేసినయెడల ప్రభుత్వమువారు హిందూమతమునకు ద్రోహము చేసినవారు మాత్రమేగాక, తమ పవిత్ర బాధ్యతకు భంగము కలిగించినవారగుదురనియు, శాసనసభల్లు లేనప్పుడు గవర్నరు అడ్వయిజర్ల సలహాతో గావింపదలచున్న ఈ సవరణను ప్రజలు తీవ్రముగా ప్రతిఘటింప వలెననియు, వివేకమార్గము నవలంబించి ప్రభుత్వమువారు యిట్టి సవరణను గావించు ఉద్దేశ్యమును వదలుకొనవలెననియు కపర్దీగారు కోరుచున్నారు.

(యు. ప్రె)

రూ 9/- లకు రైల్వేపై కేసు

పూనా, మార్చి 14:

పోలాపూరులో ఉత్సవాలు జరిగినపుడు తన కాపూరికి టిక్కెట్టు యివ్వనందుకు 9-10-0 అధికంగా యిచ్చి యింకో పూరికి టిక్కెట్టుకొని, చాల మనోవ్యథపాలైనందుకు నష్టపరిహారంగా రూ 9-7-0 యిప్పించాలని జి. ఐ పి. రైల్వేపై అవేకరు అనే పోలాపూరు వకీలు దావాచేసెను.

నేరారోపణలకు డిటెన్యూల ప్రత్యుత్తరములు

లాహోరు, మార్చి 15:

పంజాబు జెరసాలలయందలి కాంగ్రెసు డిటెన్యూల కందజేసిన నేరారోపణ పత్రికకు డిటెన్యూలు ప్రత్యుత్తరము లొసంగినవనియు, ఈ ప్రత్యుత్తరములను పంజాబు ప్రభుత్వమువారు విచారించుచున్నారనియు తెలియుచున్నది. అ. ప్రె

విక్రమాదిత్య ఉత్సవాలు

విక్రమశకం ప్రారంభోత్సవము మార్చి 25 వ తేదీన మదరాసు గోఖలే హాలులో జరుప నిశ్చయించిరి. శ్రీ ఎస్. వి. రామమూర్తిగారు అధ్యక్షత వహింతురు.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 16:—

పేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్కు కోస్తా గుడ్డంగులు) క్రొత్తరకం మెషినెపప్పు 77-8-0 కి॥ అపీమెలె 76-0-0 పేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగందె) 1 కి చెక్కు రకం 177-0-0 ఎక్కు పెల్లర్ పేల్పుటాన్పుతో వహా 180-0-0: కొబ్బరికాయలు (సిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండు రకం కొరదాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలెవరీ) ఎక్కు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగందె 1 వ రకం 210-0-0

పత్తెర: కాన్పూరు 48-3-3. 49-8-3. బంగారు, వెండి: నవరను 1-కి (దోకు దర) రు.49-1-6: నవరను 1కి (చిల్లరదర) 49-2-6: పెట్లా బంగారు తులం 71-5-0: గోల్డు మోహరు 1 కి 70-14-0: పీసువెండి తులము 100 కి (రెడి) 128-12-0: తులంవెండి 1 కి 1-5-0

ధాన్యపు ధరలు: పంగాబు సెనగలు 215 32-14-3: పంగాబు శెనగపప్పు 215 37-4-3. కందులు 205 పౌ॥ 32 0-9: ఉద్దులు 225 పౌ॥ 32-8-3.

బొంబయి ధరలు

బొంబయి, మార్చి 16:—

బరిలా ప్రత్తి	నిన్నసాయంత్రం	నేటిమధ్యాహ్నం
మార్చివాయిదా	449 0	451-0
మే	454-4	457-0
జూలై	456-12	459-0
వెండి హాజరు	129-0	128-5
,, పెటిట్మెంటుఐటువాడ	125-4	125-5
బంగారు హాజరు	71-0-6	71-0-0
,, పెటిట్మెంటుఐటువాడ	70-15-6	71-0 0
నవరను	49-2	49-2

న్యూయార్కు ప్రత్తి మార్కెటు

న్యూయార్కు, మార్చి 15:—

న్యూయార్కు ప్రత్తి: మార్చి 21·19/21·19 మే 20·73/20·73: జూలై 20 13/20 13: అక్టోబరు 19 59/19·59: డిసెంబరు 19 37: 19·37 జనవరి 19 29/19·29 మిడ్లింగ్ హాజరు 21 69 మనెలె (గరిష్టదర) 20-75 (కనిష్టదర) 20-64

మేనెల వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల		20 72
నిన్న	,,	20·86
నేటి ముగింపు వెల		20·73
నిన్న	,,	20·70

Can you keep a secret?



A large amount of the work performed by Writers in the Royal Indian Navy is strictly confidential and sometimes secret, therefore men of the utmost discretion are required. Any young man who has passed matriculation or the equivalent now has a marvellous chance of joining the R.I.N. as a Writer. Age limits are 17½ to 30 and starting pay is Rs. 60/- per month. All food, clothing and accommodation are provided free. Take this chance of joining the R.I.N., the service with tradition. Apply *now* personally or by letter to the nearest Recruiting Office.

☆ *The starting pay of a Writer in the R.I.N. is Rs. 60 per month plus Deferred Pay at Rs. 3 per month. Plus Free Accommodation, Rations, Clothing and Medical Attendance. There are also liberal leave concessions and additional allowances.*

Writers Learn the following...

Secretarial work including typewriting, filing, desp. ing and preparation of draft letters ● Accountant duties in connection with issues of all types of stores ● Cashier's duties. Payment of ship's companies and maintenance of accounts ● Maintenance of Records ● Naval Law as applied to discipline in the R.I.N. ● The handling of Codes ● The use of the pistol and rifle ● Handling of boats under oars and sail ● Anti-gas measures ● First Aid.

R·I·N
India's Navy

Apply today to any of the Recruiting Offices listed below

LAHORE:—The Recruiting Officer, 14, Abbet Road.
PESHAWAR:—The Recruiting Officer, Cavagnary Road
HYDERABAD (SIND):-The Recruiting Officer, 12, Outram Lines.
JULLUNDUR:—The Recruiting Officer, Bungalow No. 72.
RAWALPINDI.—The Recruiting Officer, Murree Road. Near Octroi Post No. 9.
AMBALA:—The Recruiting Officer, 101. The Mall.
LUCKNOW:—*The Technical Recruiting Office, Hazratgang*
ALLAHABAD:—*The Assistant Technical Officer, 18, Canning Road*
CALCUTTA:—*The Deputy Technical Recruiting Officer, No 7, St George's Gate Road, Hastings*
DELHI:—*The Recruiting Officer, 1, Lothian Road, Kashmere Gate.*
BANGALORE:—*The Technical Recruiting Officer, Cornwallis Barracks, Trinity Road.*
COIMBATORE:—*The Deputy Recruiting Officer, Trichy Road*
MADRAS:—*Deputy Technical Recruiting Officer, Pudupet Lines, Mount Road*
POONA:—*The Technical Recruiting Officer, Staunton Road*
BOMBAY:—*The Deputy Technical Recruiting Officer, Esplanade Road (North), Dhobi Talao.*

AIA 011

అతని యుద్ధంపని సాగుతూనే వుండాలి
కీళ్ళవాతం అడ్డు తగలరాదు

యుద్ధంపనికి కీళ్ళవాతం అడ్డుపడితే, కీళ్ళవాతమే పోవాలి! ఒక బ్రిటిష్ యుద్ధపనివాడు కీళ్ళవాతాన్ని ఎట్లా సాగనంపింది చూడండి

"నా పని చాలా ముఖ్యమైనది" అని వ్రాశాడు "రెండు పెద్ద బాయిలర్లు నా ఆధీనంలో వున్నవి. రాత్రింతా పనిచేస్తవి. కీళ్ళవాతం, మలబద్ధంతో మూడుసం వత్సరాలు యమయాతనపడ్డాను. నా పని నిర్వహించడానికనిరకబాధ, అనుభవించేవాణ్ణి. ఎప్పుడూ అలసటగా వుండేది. అప్పుడు కృయేన్ సాల్టులను వాడాను. మూడువారాలతర్వాత నాలో గుర్తించలేనంత మార్పు కలిగింది. నా పనిని యిప్పుడు యిదివరకు చేసినదానికంటే మిక్కిలి చాకచక్యంగా చేయగల్గుతున్నాను ఒక్క నిమయం కనిపెట్టాను. యిప్పుడు గాఢంగా నిద్ర పట్టుతోంది. కృయేన్ సాల్టులను నా హృదయపూర్వకమైన వందనాలు. 40 సం॥ లకుమించిన వయస్సుగలవారందరూ కృయేన్ సహాయాన్ని పొందమని నా సలహా."

—జె. గ్రూంబ్రిజ్జి.

సాధారణంగా, రక్తంలో కల్మషాలుంటే కీళ్ళవాతం వస్తుంది. మీరక్తనాళాలను శుభ్రపర్చుకుంటే కీళ్ళలో కల్మషాలు పూడుకోవు. ఇదే కృయేన్ మీకు చేసే సహాయం. చివిధఖనిజలవణాలు సరియైనపాళ్ళలో కలిపి ఇదే కృయేన్. అది జీర్ణకోశానికి మూత్రపిండానికి చురుకు కల్గించును. కృయేన్ శరీరాన్నంతా సుభ్రంచేయును.

అన్నిస్టోరులు, కెమిస్టులు, బజారులలోను లభించును. Kruschen NO 7

"లివరెక్స్"
పల్లెటూళ్ళలో పిల్లవాడు

శ్రీశైలక్షేత్రం
వసంత నవరాత్ర మహోత్సవములు

తారణం చైత్ర శుద్ధ పాడ్యమి (26-3-44) } మొదలు { చైత్ర శుద్ధ దశమీ పర్యంతము (3-4-44) వరకు

శ్రీశైలక్షేత్రమందు

దేశారిష్ట నివారణార్థమును ప్రజాశాంతికొరకై నాగప్రతిష్ఠ, రుద్రయాగము, చండీ హోమము మహాపూజలు జరుపబడును.

యాత్రికులకు శ్రీశైలక్షేత్రమందు తగు వసతులు యేర్పాటుచేయబడును.

కోరెలసుంట్లు, 10-3-44 }

పాణ్యం రామయ్య,
శ్రీశైల పరిపాలన సంఘాధ్యక్షుడు.

షార్కు లివర్ ఆయిల్
మద్రాస్ గవర్నమెంటు బ్రాండు

మద్రాసు, యిండస్ట్రీస్ అండ్ కామర్సు డిపార్టుమెంటు తాలూకు, కాలికట్ గవర్నమెంటు ఆయిల్ ఫ్యాక్టరీలో, ప్రత్యేకంగా యేర్పడిన షార్కు లివరులనుండి, జాగ్రత్తగా ఆరోగ్య పద్ధతులపై తయారుచేయబడినది.

జాడ్యములను పోగొట్టి, ఆరోగ్యం, బలము, పటుత్వము నొసంగునది.

ఖరీదు: సీసా 1-కి రు 1-12-0.

షార్కు లివర్ ఆయిల్ కొనేటప్పుడు "మద్రాసు గవర్నమెంట్ బ్రాండ్" అడుగుడు.

మద్రాసు ప్రెసిడెన్సీ, పరిసర సంస్థానాలకు యేజంట్లు:
మెసర్సు ప్యారీ అండ్ కంపెనీ, లిమిటెడ్,,
మదరాసు.

తయారుచేసినది:
గవర్నమెంటు ఆయిల్ ఫ్యాక్టరీ కాలికట్.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T. Madras.